
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com


సోమవారం
15 ఏప్రిల్
2024
పేజీలు 8

గుంటూరు
పల్నాడు

## ఇది ప్రజాస్వామ్యంపై
# జరిగిన దాడి







- ఓటమి భయంతో అల్లర్ల సృష్టికి కుట్ర
- జగన్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ గుంటూరులో నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఇది జగన్‌పై జరిగిన దాడి కాదు.. ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి.. జగన్‌కు లభిస్తున్న జన నీరాజనం చూసి సహించలేక తెలుగుదేశం దాని తోక పార్టీలు చేసిన దాడి.. అని ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి వ్యాఖ్యానించారు. ఓటమి భయంతో రాష్ట్రంలో ఏదో ఒక విధంగా అలజడి సృష్టించి, శాంతిభద్రతలకు విఘాతం కల్పించాలన్న దురుద్దేశంతో రాజ్యాంగానికి తూట్లు పొడిచే రీతిలో రెచ్చగొడుతున్నారనీ.. సంయమనం కోల్పోకుండా సహనంతో వ్యవహరించాలనీ.. ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యయుతంగా బస్సుయాత్ర చేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ వైసీపీ శ్రేణులు గుంటూరులో శాంతియుతంగా నిరసన ప్రదర్శన నిర్వహించారు. నల్ల బ్యాడ్జీలు ధరించి, నల్ల జెండాలతో ఆదివారం బృందావన్ గార్డెన్స్‌లోని ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి క్యాంపు కార్యాలయం నుంచి మొదలైన ఈ ప్రదర్శన లక్ష్మీపురంలో ముగిసింది.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, దేశమంతటా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా జరుపుకుంటూ.. ఆయన అందించిన రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగుతామని ప్రతినబూనుతున్న తరుణంలో.. మన రాష్ట్రంలో మాత్రం అంబేద్కర్ రాజ్యాంగాన్ని అపహాస్యం చేసే విధంగా విపక్షాలు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. తాజాగా విజయవాడలో జగన్‌పై జరిగిన దాడిని దానికి పరాకాష్టగా ఆయన ఉదహరించారు. రాజ్యాంగ బద్ధంగా తాను చేసిన కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ.. తాను మంచి చేశానని భావిస్తేనే ఓటేయమని అభ్యర్థిస్తూ బస్సుయాత్ర నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్‌పై దాడి చేయడమంటే.. అది రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కల్పించే అంశంగానే భావించాల్సి ఉంటుందని లేళ్ళ అప్పిరెడ్డి స్పష్టం చేశారు. అందుకే రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయాలకు అతీతంగా దీన్ని ప్రజాస్వామ్య వాదులంతా ముక్త కంఠంతో ఖండిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. నిజానికి జగన్‌కు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక ఓటమి భయంతోనే ఈ దుశ్చర్యకు పాల్పడ్డారన్న సంగతి ప్రజలందరికీ తెలిసిపోయిందని ఆయన తేల్చి చెప్పారు. ప్రజాబలంతో గెలవలేమన్న వాస్తవాన్ని గ్రహించి ఇలాంటి ఘటనలతో అల్లర్లు సృష్టించడం ద్వారా లబ్ధి పొందాలన్న కుట్రలకు తెరతీశారని ఆయన ఆరోపించారు. ఎన్ని కుయుక్తులు పన్నినా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని అడ్డుకోవడం ఎవరి తరమూ కాదన్నారు. ఇకనైనా ఇలాంటి నీచమైన పనులకు స్వస్తి పలకాలని వారికి హితవు పలికారు. లేదంటే తమ తీర్పు ద్వారా తగిన విధంగా బుద్ధి చెప్పేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నట్లు లేళ్ళ అప్పిరెడ్డి హెచ్చరించారు.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు డొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైయస్ జగన్‌పై దాడి చేయడం ద్వారా రాష్ట్రంలో శాంతియుత ఎన్నికల నిర్వహణను మిగతా 2వ పేజీలో



# అంబేద్కర్ ఆశయాలకు కృషి చేద్దాం

### గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి పిలుపు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

డా.బి.ఆర్.అంబేడ్కర్ గారి 134 వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం కలక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి , సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, డిఆర్ ఓ పెద్ది రోజా తో కలసి డా.బి.ఆర్.అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచం మొత్తానికి ఆదర్శవంతుల్లో భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేడ్కర్ ముందు వరుసలో వుంటారన్నారు. సాధారణ కుటుంబంలో పుట్టి విద్యాపరంగా దేశ విదేశాల్లో 32 డిగ్రీలు పొందిన గొప్ప మేధావి డా.బి.ఆర్.అంబేడ్కర్ అన్నారు. అప్పటి సమాజంలో అత్యంత దారుణమైన పరిస్థితుల్లో వుండి కూడా ఆయన ఒక జ్ఞాన బాంఢాగారంగా ఎదిగారన్నారు. ప్రతికూల మిగతా 2వ పేజీలో

# అంబేద్కర్ వ్యక్తి కాదు.. ఒక శక్తి

- దళితుల ఆత్మగౌరవానికి ప్రతీక
- అంబేద్కర్ ఆశయాలు దేశానికే ఆదర్శం
- జగనన్న ప్రభుత్వంలోనే పేదలకు నిజమైన మేలు
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని
- ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అంటే ఒక వ్యక్తికాదని.. ఒక శక్తి అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. గుంటూరు చంద్రమౌళినగర్ లోని మిగతా 2వ పేజీలో



## తెలుగు సంవత్సరాది క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

తెలుగు సంవత్సరాది ఉగాది పండుగని పురస్కరించుకొని రాష్ట్ర శిల్పారామం ఆర్ట్ , క్రాఫ్ట్ మరియు కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో నూతనంగా ముద్రించిన తెలుగు సంవత్సరాది క్యాలెండర్ ను ఆదివారం జిల్లా కలెక్టర్ మల్లి వేణుగోపాల్ రెడ్డి కలక్టరేట్ లోని వి.సి హాల్ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా సంయుక్త కలెక్టర్ రాజకుమారి గణియా, జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా, సాంఘీక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ మధుసూదనరావు, డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ అధికారి వీరాచారి, గ్రౌండ్ వాటర్ డిప్యూటీ డైరెక్టర్ వందనం , జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ మహబూబ్ బాషా,చేనేత అసిస్టెంట్ డైరెక్టర్ వనజా, శిల్పారామం పరిపాలనాధికారి శ్రీనివాసరెడ్డి, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ విజయలక్ష్మీ , ఎస్.ఈ కార్పొరేషన్ ఈడి ప్రేమ కుమారి, కలక్టరేట్ లీగల్ సెల్ పర్యవేక్షకులు లక్ష్మయ్య జిల్లా టూరిజం అధికారి నాయుడు , ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఇది ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి

(మొదటి పేజీ తరువాయి)

విపక్షాలు ప్రశ్నార్థకంగా మార్చాయని విమర్శించారు. స్వేచ్ఛాయుత ఎన్నికలకు భంగం కలిగించే ఇటువంటి చర్యలపై కేంద్ర ఎన్నికల సంఘం తక్షణమే స్పందించాలని, బాధ్యులను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అప్పుడే రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశించిన విధంగా ప్రజలు ఏ భయమూ లేకుండా స్వచ్ఛందంగా తరలి వచ్చి స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోగలుగుతారని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ నిరసన ర్యాలీలో జీడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు (లాలుపురం రాము), గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షుడు మందపాటి శేషగిరిరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, కార్పొరేటర్లు ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి), షేక్ రోషన్, పడాల సుబ్బారెడ్డి, అంబేద్కర్, బూసి రాజలత, గేదెల రమేష్, బోడపాటి కిషోర్, మోతుకూరి వెంకటరత్నం, గీతా మందిరం ఛైర్మన్ వెలుగూరి రత్నప్రసాద్, నవ్యాంధ్ర యమ్మార్పీయస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరిశపోగు శ్రీనివాసరావు, పార్టీ నేతలు అంగడి శ్రీనివాసరావు, ఉడతా కృష్ణ, అత్తోట జోసెఫ్, నూనె ఉమామహేశ్వరరెడ్డి, పానుగంటి చైతన్య, ఓర్చు శ్రీనివాసరావు, ఆనం సంజీవరెడ్డి, మాదాసు కిరణ్, ఆలా కిరణ్, కాటూరి విజయ్, మహేంద్ర గులేచ, మిర్చి యార్డు డైరెక్టర్లు కొత్తపల్లి శివసాంబిరెడ్డి, కొత్తపేట సతీష్, షేక్ రబ్బానీ, కౌండిన్య, బైరెడ్డి రవీంద్రారెడ్డి, రెడ్డి కోటేశ్వరరావు, మాదాసు భాగ్యారావు, గనిక జాన్సీ, వెంకాయమ్మ, విజయారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ ఆశయాలకు కృషి చేద్దాం

(మొదటి పేజీ తరువాయి)

పరిస్థితులను ఎదుర్కొని ఆశయ సాధన కోసం ఆయన తన జీవితాన్ని పణంగా పెట్టి దేశానికి రాజ్యాంగాన్ని అందించి చిరస్మరణీయులు అయ్యారన్నారు. ఆయన ఆశయాలను, ఆలోచనలు, స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా వుందని ఈ సందర్భంగా గుంటూరు జిల్లా ప్రజలకు మనవి చేస్తున్నానన్నారు. సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ సామాజికంగా , ఆర్థికంగా రాజకీయంగా భారత దేశం ఏ విధంగా పురోగతి సాధించాలని తపన పడ్డారన్నారు. భారత దేశానికి గొప్ప లిఖిత రాజ్యాంగాన్ని అందించారన్నారు. వారు తన జీవితంలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని భారతరత్న గా ఎదిగారన్నారు. అప్పటి ప్రతికూల పరిస్థితుల్లో కూడా అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని ఎన్నో డిగ్రీలు పొందిన డా.బి.ఆర్.అంబేద్కర్ ప్రపంచ మేధావి అని కొనియాడారు. వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాల్సి వుందని, అప్పుడే వారికి సరైన నివాళులు అర్పించినట్లు అవుతుందని తెలిపారు. డీడీ సోషల్ వెల్ఫేర్ మధుసూధన రావు, డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ అధికారి వీరాచారి, గ్రౌండ్ వాటర్ డిప్యూటీ డైరెక్టర్ వందనం , కలక్టరేట్ లీగల్ సెల్ పర్యవేక్షకులు లక్ష్మయ్య , డా.బి.ఆర్.అంబేద్కర్ గారి జీవిత చరిత్ర విశేషాలను ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖాధికారి మహబూబ్ బాష, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ విజయలక్ష్మీ , చేనేత జౌళి శాఖ ఏ.డి వనజా, ఎస్.ఈ కార్పొరేషన్ ఈడి ప్రేమ కుమారి, జిల్లా టూరిజం అధికారి నాయుడు, , సాంఘీక సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# చరిత్రలో నిలిచిపోయిన మేమంతా సిద్ధం ర్యాలీ



- సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు
- ఈనెల 24వ తేదీన నామినేషన్ వేస్తున్న.. ఆశీర్వదించండి
- ధన్యవాదాలు సమావేశంలో మంత్రి అంబటి
- ప్రజలతో మమేకమవుతున్న నాయకుడు మీ రాంబాబు
- పూర్వ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్

**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** లీటర్ పెట్రోల్ పోయించలేదు, క్వార్టర్ మద్యం అందించలేదు, సత్తెనపల్లికి అన్న వస్తున్నాడు అని పిలుపునివ్వగానే జగన్మోహన్ రెడ్డి పై అభిమానం , నాపై ప్రేమతో చరిత్రలో నిలిచిపోయాలా హాజరై రోడ్ షోను జయప్రదం చేశారని, పేరుపేరునా మీ అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నానని రాష్ట్ర జల వనరుల శాఖ మాత్యులు అంబటి రాంబాబు అన్నారు. శనివారం నియోజకవర్గ కార్యాలయంలో మేమంతా సిద్ధం రోడ్ షో దిగ్విజయమైన సందర్భంగా ఆయన ధన్యవాద సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ ప్రజాబలం అంటే జగన్మోహన్ రెడ్డిదేనఅన్నారు. ఆయనకున్న ప్రజాధరణ ప్రస్తుతం ఎవరికి లేదని వివరించారు. జగన్ రోడ్ షోకు జనం లేక వెలవెలా అని రాసిన ఈనాడు రామోజీకి బుద్ధి లేదని , ఇది దుర్మార్గపు రాతలు అన్నారు. గత ఎన్నికల్లో వచ్చిన మెజార్టీ కంటే పెరగాలని అభ్యర్థిస్తున్నానన్నారు. గెలుపు కోసం కాదు మెజార్టీ కోసమే కృషి చేయాలని నాయకులకు సూచించారు. పైసల కోసం కక్కుర్తి పడే వాడిని కాదని , మీ ప్రేమాభిమానాల కోసం పరితపిస్తానన్నారు చచ్చేంత వరకు జగన్ వెంటే నడుస్తానని మరోమారు స్పష్టం చేశారు. రాజీనామా చేసిన వాలంటీర్లే జగనన్న సైనికులు అన్నారు. మన ప్రభుత్వం రాగానే వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈనెల 24వ తేదీన దేవరంపాడు నేతి వెంకన్న స్వామి వద్ద నామినేషన్ పత్రాలను పూజ చేయించుకుని ర్యాలీగా వచ్చి దాఖలు చేస్తానన్నారు. జగన్మోహన్ రెడ్డి వచ్చిన ఈ ర్యాలీకి.. జగనన్న టికెట్ ఇచ్చిన అంబటి నామినేషన్ కు అంతకంటే ఎక్కువ మంది జనం రావాలన్నారు. విశ్వాస ఘాతకులను ఓడించి , విశ్వాస పాత్రలను గెలిపించాలని ఆయన కోరారు. రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ,గుంటూరు జిల్లా వైఎస్ఆర్ సిపి అధ్యక్షులు డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు నియోజవర్గంలో ప్రజలతో మమేకమవుతున్నారని వివరించారు. అంబటి ఏ కార్యక్రమం చేసినా రాష్ట్రమంతా గమనిస్తుందన్నారు. అంబటిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని వివరించారు పూర్వ గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చిట్టా విజయభాస్కర్ రెడ్డి, పలువురు నాయకులు మాట్లాడారు. పట్టణ పార్టీ అధ్యక్షులు సహారా మౌలాలి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గస్థాయి ప్రజాప్రతినిధులు, మండల పార్టీ కన్వీనర్లు ముఖ్య నాయకులు వైఎస్ఆర్సిపి అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులు ఉన్నారు

# సీఎం జగనన్న పై దాడి దుర్మార్గం : ఎమ్మెల్యే పిన్నెల్లి

**మాచర్ల టౌన్, మేజర్ న్యూస్ :** శనివారం రాత్రి మేమంతా సిద్ధం రోడ్ షోలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై దాడి దుర్మార్గపు చర్య అని ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. దాడిని ఖండిస్తూ ఆదివారం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి, పార్టీ నాయకులు నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తం చేస్తూ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మేమంతా సిద్ధం సభలకు వేలాదిగా జనం హాజరుకావడాన్ని చూసి ఎన్డీఏ కూటమి పార్టీలకు భయం పట్టుకుందని, ఎన్డీఏ కుటమి సభ్యులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని వ్యక్తిగతంగా దెబ్బతీసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబును చూస్తే రాష్ట్ర ప్రజలకు ఏ ఒక్క సంక్షేమ పథకం గుర్తు రాదని, ఆయన ప్రజలకు చేసింది ఏమీ లేదని, అబద్దాలతోనే చంద్రబాబు కాలం పూర్తి అయిందని, తలకిందులుగా తపస్సు చేసినా రాష్ట్ర ప్రజలు చంద్రబాబును నమ్మరని, ప్రజలకు మేలు చేయాలన్న ఆలోచన ఎన్డీఏ కూటమిలో ఏ ఒక్కరికి లేదని, రాష్ట్రంలో ఏదో ఒక గొడవ సృష్టించి రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు తెలుగుదేశం పార్టీ కూటమి సభ్యులు ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఉంటున్న ఎస్సీల గుండెచప్పుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అని, ఎస్సీ ల మనోభావాలు దెబ్బతీసేందుకు కూటమి సభ్యులు ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమాన్ని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు చేస్తున్నారని, అవినీతికి ఎక్కడ తావు లేకుండా నేరుగా లబ్ధిదారుల అకౌంట్లలోనే నగదు జమ చేస్తున్నారని తెలిపారు. ప్రతి కుటుంబంలో ఏదైనా మేలు జరిగితేనే మాకు ఓటు వేయండి అని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజలను అడిగే తీరు చూస్తుంటే ఆయన రాష్ట్ర ప్రజలకు అందించిన సంక్షేమం పట్ల ఎంత చిత్తశుద్ధితో ఉన్నారో ప్రజలందరికీ అర్థమవుతూనే ఉందని స్పష్టం చేశారు. మే 13వ తేదీన తమ ఓటుతో రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం పార్టీకి బుద్ధి చెప్తారని అన్నారు. అలానే మరోసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని అఖండ మెజారిటీతో ప్రజలు గెలిపించుకుంటారని అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డిని ప్రజల నుండి దూరం చేసేందుకు చంద్రబాబు డైరెక్షన్లో ఎన్డీఏ కూటమి సభ్యులు పనిచేస్తున్నారని, ఇప్పటికైనా ప్రజలు మేలుకొని నిజ నిజాలు గ్రహించాలని ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కొమ్మారెడ్డి చలమారెడ్డి, మాచర్ల మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన్న ఏసోబు, పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ తాడి వెంకటేశ్వర్ రెడ్డి, కౌన్సిలర్లు మస్తాన్, మంద సంతోష్, పార్టీ నాయకులు బత్తుల ఏడుకొండలు, జలీల్ ఖాన్, గట్ల కోటిరెడ్డి, చిల్లంచర్ల సత్యనారాయణ, పిన్నెల్లి హనుమిరెడ్డి, అనంతరావమ్మ వేల్పుల గురవయ్య, అల్లి జీవన్, తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ వ్యక్తి కాదు.. ఒక శక్తి

**(మొదటి పేజీ తరువాయి)**

వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఆదివారం అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ భారతగడ్డపై శాశ్వతముద్ర వేసుకున్న మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. మన దేశ ముద్దు బిడ్డ అంబేద్కర్ అని చెప్పారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు అని ప్రశంసించారు. న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయ నేతగా, రాజ్యాంగ నిర్మాతగా ఈ దేశానికి తరతరాలు గుర్తుంచుకునేలా గొప్ప సేవలు అందించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. అంటరానితనం, కుల నిర్మూలన కోసం విశేషంగా కృషి చేసిన ఆదర్శనీయుడని తెలిపారు. కొలంబియా విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ, లండన్ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టాలు పొందిన మన దేశ అరుదైన వ్యక్తి అని కొనియాడారు. అంబేద్కర్ తరతరాలకు ఆదర్శనీయుడని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు ఎంతో గొప్పవని చెప్పారు.

**అంబేద్కర్‌కు నిజమైన వారసుడు జగనన్న**

అంబేద్కర్‌కు నిజమైన వారసుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని మంత్రి విడదల రజిని తెలిపారు. అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని స్థానిక లాడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు తలెత్తుకునేలా గొప్ప పాలన అందించిన నాయకుడు జగన్ అని కొనియాడారు. రిజర్వేషన్ల కోసం అంబేద్కర్ పోరాడారని, ఇప్పుడు జగనన్న ఎవరూ చెప్పకపోయినా బీసీలు, ఎస్సీలు, ఎస్టీలకు రాజకీయ అవకాశాలు అదనంగా కల్పిస్తున్నారని పేర్కొన్నారు. పేదల ఆర్థిక స్వేచ్ఛను అంబేద్కర్ కాంక్షించారని, జగనన్న పేదలు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని వెల్లడించారు. కార్యక్రమంలో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, ఇన్‌చార్జిలు, స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆయా డివిజన్ల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, మండల ఇన్‌చార్జిలు, అనుబంధ విభాగాల నాయకులు, బూత్ కన్వీనర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్.వి.ఆర్ & జె.సి.లో అంబేద్కర్ జయంతి వేడుకలు

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషించిన డా: బి ఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం అని ఆర్.వి.ఆర్ & జె.సి. ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆదివారం స్థానిక చౌడవరంలోని ఆర్.వి.ఆర్ & జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో.. కళాశాల కోడ్ ఆఫ్ కండక్ట్ అండ్ ఎథిక్స్ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశ ఆర్థిక స్థితి మెరుగుపరుచుకోవడంలో విద్య ప్రధాన పాత్ర పోషిస్తుందని, అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరికి విద్యను అందించడంలో, ప్రతి పౌరునికి సమానత్వం, సౌభ్రాతృత్వం అందించడంలో అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని కళాశాల సెక్రటరీ & కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. మొత్తం 11 భాషలలో ప్రావీణ్యంగా మాట్లాడుతూ, భారతదేశ చరిత్రలో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తులలో అంబేద్కర్ ఒకరని, యువతకు ఆయన స్ఫూర్తి దాయకమని కళాశాల ప్రిన్సిపాల్ కొల్లా శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో



కళాశాల అకడమిక్ అండ్ ఆర్&డి డైరెక్టర్ కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ & అడ్మినిస్ట్రేషన్ ఎన్.వి. శ్రీనివాస రావు, కళాశాల కోడ్ ఆఫ్ కండక్ట్ అండ్ ఎథిక్స్ కమిటీ కన్వీనర్ యెన్. రేణుక, కమిటీ సభ్యులు, కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# మృతి చెందిన ఫోటోగ్రాఫర్ కుటుంబానికి సీఐ పది వేలు ఆర్థిక సాయం



**వినుకొండ మేజర్ న్యూస్:** ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సాధారణ సమావేశం లాయర్స్ స్ట్రీట్ లో గీతమ్స్ స్కూల్స్ నందు నిర్వహించడం జరిగినది. వంగపల్లి బ్రహ్మం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఇటీవల రోడ్డు ప్రమాదం లొ మరణించిన ఫోటోగ్రాఫర్ వినోద్ కుమార్ (వేల్పూరు ) కుటుంబానికి హార్దిక సహాయం అందించారు. అసోసియేషన్ అధ్యక్షుడు కేశనపల్లి సుబ్బారావు మాట్లాడుతూ వినోద్ కుమార్ మృతి వారి కుటుంబానికి ఎంతో లోటు అని, వారి కుటుంబానికి వినుకొండ ఫోటోగ్రాఫర్స్ అండగా ఉంటారు అని తెలియజేశారు, సమావేశానికి ముఖ్య అతిథి గా వచ్చిన పట్టణ ci సాంబశివరావు మాట్లాడుతూ, వివాహాది శుభకార్యాలు కోసం వెళ్లి వస్తూ ఫోటోగ్రాఫర్స్ బైక్ ప్రమాదా లకు గురికావడం చాలా బాధాకరం అని ఫోటోగ్రాఫర్స్ మరింత జాగ్రత్తలు తీసుకోవాలి అని, రోడ్డు ప్రమాదంలో మరణించిన వినోద్ కుటుంబానికి తన వంతు సహాయం గా 10,000 వేల రూపాయలు మృతిని భార్య రూప, పిల్లలు సంజయ్, ధనుశ్రీలకు అందించారు,అంతేకాక భవిష్యత్తు లో పిల్లల చదువుకు సహాయం అందిస్తాను అని తెలిపారు. అనంతరం ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ తరుపున 72,500 ఫోటోగ్రాఫర్ కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ సెక్రెటరీ శ్రీకాంత్ రాయల్, శ్యామ్, మల్లికార్జున్, గణేష్, వెంకటేష్, నాని, నాగూరు, బ్రహ్మం, కన్నయ్య, ఇమ్మనియేలు, నాగరాజు రఫీ, అయ్యప్ప ,గోపి,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**రెంటచింతల మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన రెంటచింతల లోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల నాయకులు మర్రి రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని నిర్మించి దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సమానమైన హక్కులను కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని అంబేద్కర్, పూలే ల వంటి మహనీయుల స్ఫూర్తి తో బలమైన విద్యా వ్యవస్థను ఏర్పాటు చేసి బడుగు బలహీన వర్గాల హృదయాలలో చిరస్మరణీయంగా డాక్టర్ అంబేద్కర్ ఉన్నారని తెలిపారు. సుమంత్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలని బడుగు బలహీన వర్గాలు ఈరోజు స్వేచ్ఛగా ఉన్నారంటే ఆయన చలవే అని వారు తెలియజేశారు.ఇప్పుడు వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తున్నారు తప్ప అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అమలు చేయడం లేదు అని అన్నారు.న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా,రాజకీయ వేత్తగా,సామాజిక సంస్కర్తగా,రాజ్యాంగ నిర్మాతగా, ఎప్పటికీ భారతీయుల గుండెల్లో నిలిచిపోయే వ్యక్తి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్



అని కొనియాడారు. మర్రి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో రైలు పేటలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు, ఈ కార్యక్రమంలో జ్ఞానయ్య, థామస్, జకరయ్య, మామిడి శ్యామ్, స్వెరాజ్, బోడపాటి రామకృష్ణ,మూలి రాజారెడ్డి, ఒరుగంటి ఇన్నారెడ్డి, సిద్దయ్య, జోజిరెడ్డి, చేరెడ్డి కృష్ణారెడ్డి, దండే శివయ్య, మంచికల్లు శివ, రాయపరెడ్డి, బాల యేసు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ లు ఐక్యంగా ముందుకు నడవాలని అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ శ్రీనివాసులు



**సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్:** విశ్వబ్రాహ్మణ లు ఐక్యంగా ముందుకు నడవాలని అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ శ్రీనివాసులు కోరారు. ఆదివారం సత్తెనపల్లి సనారి వీరబ్రహ్మేంద్ర ఆశ్రమం లో నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ సంఘం మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సభకు పట్టణ సంఘం అధ్యక్షుడు కోటగిరి పోతూ లూరయ్య అధ్యక్షత వహించారు. శ్రీనివాసులు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ... నియోజకవర్గంలో సుమారు మూడు వేల ఓటర్లు కలిగిన విశ్వబ్రాహ్మణులు రాజకీయంగా సామాజికంగా ఎదగాలన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవం గా ఎన్నుకొన్నారు. ఎన్నికల అధికారులుగా పోతులూరయ్య, వంగిపురపు సూర్యనారాయణ, దాసు భాస్కరా చారి వ్యవహరించారు. సత్తెనపల్లి నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం అధ్యక్షునిగా చింతాడ రమేష్, ప్రధాన కార్యదర్శిగా రంగు నాగ భూషణం, కోశాధికారిగా సిద్దు ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా రాళ్ళబండి నాగేశ్వర రావు, కోసూరి రాంబాబు, సిద్ది కృష్ణమాచారి, కొమ్మూరి మల్లిఖార్జునరావు, సహాయ కార్యదర్శులుగా మోముల్లూరి సుబ్బాచారి, కన్నెగంటి రామబ్రహ్మం ఆచారి, అద్దంకి నాగభూషణం ఆచారి, వంగిపురపు పరమేశ్వరరావు, ప్రధాన సలహాదారులుగా వానపాముల రత్నాచారి, కోసూరి అంకయ్య, పోతులూరయ్య లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం



**గురజాల, మేజర్ న్యూస్ :** అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సీఎం జగన్ పాలన సాగుతుందని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వర్లు (కేవీ) అన్నారు. పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అణగారిన వర్గాలు కూడా సామాజిక ఆర్థిక రాజకీయ సాధికారత సాధించాలని జీవితాంతం తపించిన గొప్ప మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని.... ఆయన ఆశయ సాధనకు కట్టుబడి మనమంతా ఆయన అడుగుజాడల్లో నడుద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సిద్దాడపు గాంధీ, పట్టణ కన్వీనర్ కుక్కమూడి అన్నారావు, ఎంపీపీ కొమ్మినేని నారాయణమ్మ బుజ్జి, జడ్పిటిసి ఆరికట్ల శ్రీనివాసరెడ్డి, నగర పంచాయతీ వైస్ చైర్పర్సన్ మన్నెం ప్రసాదరావు, వీరంరెడ్డి అమరారెడ్డి, పీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

**జగన్‌పై దాడి పిరికిపంద చర్య -వైసీపీ నాయకులు**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై దాడి పిరికిపంద చర్య అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. పట్టణం లోని వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ జగన్ చేసిన సంక్షేమం...అభివృద్ధి కార్యక్రమాలను చూసి కొందరూ ఓర్వలేక నేతలు ఇలాంటి చర్యలు పాల్పడుతున్నారని, జగన్కు ఆదరణ వస్తుందని చంద్రబాబు తట్టుకోలేక దాడి చేయించారని అన్నారు. పక్కా పథకం ప్రకారమే దాడి జరిగిందని.... దాడి వెనుక ఎవరున్న పోలీసులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సిద్దాడపు గాంధీ, పట్టణ కన్వీనర్ కుక్కమూడి అన్నారావు, ఎంపీపీ కొమ్మినేని నారాయణమ్మ బుజ్జి, జడ్పిటిసి ఆరికట్ల శ్రీనివాసరెడ్డి, నగర పంచాయతీ వైస్ చైర్పర్సన్ మన్నెం ప్రసాదరావు, వీరంరెడ్డి అమరారెడ్డి, పీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## జేబిఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**తెనాలి, మేజర్ న్యూస్:** బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని జై భీమ్ ఫెడరేషన్ వ్యవస్థాపకులు కటేవరపు దేవానంద్ పేర్కొన్నారు. పట్టణంలోని జై భీమ్ ఫెడరేషన్ కార్యాలయంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయులు అంబేద్కర్ అని,ఆయన జీవితం ప్రతిఒక్కరికి ఆదర్శమన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్,జై భీమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నవ ప్రభాకర్,జై భీమ్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాకి దేవసహాయం,జై భీమ్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బేతాల భూషణం,వైసీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పినపాటి అనిల్,వైసీపీ పట్టణ అధికార ప్రతినిధి గొరికపూడి బాలరాజు,పల్లెపాగ రాజ్ కుమార్,కొత్తపల్లి రామారావు పాల్గొన్నారు.

## 14వ వార్డు లో ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల ప్రచారం

**వినుకొండ మేజర్ న్యూస్:** పట్టణంలోని 14వ వార్డు నందు ఎన్నికల ప్రచారంలో భాగంగా శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు తనయ రాలు మణికుమారి వార్డు లో పర్యటించారు.ప్రతి గడపకు వెళుతూ, ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, వారి కుటుంబ లో ఒకరిగా వారి కష్టసుఖాలను తెలుసుకుంటూ, వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి ని ప్రతి ఒక్కరికీ వివరిస్తూ, ప్రజల్లో ముందుకు సాగారు. ఇలాంటి అభివృద్ధి కొనసా గాలంటే మళ్లీ వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఎమ్మెల్యేగా గెలవాలని, అందుకు మీ సహాయ సహకారాలు ఓటు రూపంలో ఫ్యాన్ గుర్తు కు వేసి బ్రహ్మనాయుడు కి సహకరించాలని కోరారు.

# ఆర్.వి.ఆర్ & జె.సి.లో అంబేద్కర్ జయంతి



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషించిన డా: బి ఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం అని ఆర్.వి.ఆర్ & జె.సి. ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆదివారం స్థానిక చౌడవరంలోని ఆర్.వి.ఆర్ & జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో.. కళాశాల కోడ్ అఫ్ కండక్ట్ అండ్ ఎథిక్స్ కమిటి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశ ఆర్థిక స్థితి మెరుగుపరుచుకోవడంలో విద్య ప్రధాన పాత్ర పోషిస్తుందని, అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరికి విద్యను అందించడంలో, ప్రతి పౌరునికి సమానత్వం, సౌభ్రాతృత్వం అందించడంలో అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని కళాశాల సెక్రటరీ & కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. మొత్తం 11 భాషలలో ప్రావీణ్యంగా మాట్లాడుతూ, భారతదేశ చరిత్రలో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తులలో అంబేద్కర్ ఒకరని, యువతకు ఆయన స్ఫూర్తి దాయకమని కళాశాల ప్రిన్సిపాల్ కొల్లా శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ అండ్ ఆర్&డి డైరెక్టర్ కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ & అడ్మినిస్ట్రేషన్ ఎన్.వి. శ్రీనివాస రావు, కళాశాల కోడ్ అఫ్ కండక్ట్ అండ్ ఎథిక్స్ కమిటి కన్వీనర్ యెన్. రేణుక, కమిటీ సభ్యులు, కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## మృతి చెందిన ఫొటోగ్రాఫర్ కుటుంబానికి సీఐ పది వేలు ఆర్థిక సాయం



**వినుకొండ మేజర్ న్యూస్ :** ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సాధారణ సమావేశం లాయర్స్ స్ట్రీట్ లో గీతమ్స్ బ్లూమ్స్ నందు నిర్వహించడం జరిగినది. వంగపల్లి బ్రహ్మం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఇటివల రోడ్డు ప్రమాదంలో మరణించిన ఫోటోగ్రాఫర్ వినోద్ కుమార్ (వేల్పూరు) కుటుంబానికి హార్దిక సహాయం అందించారు. అసోసియేషన్ అధ్యక్షుడు కేశనపల్లి సుబ్బారావు మాట్లాడుతూ వినోద్ కుమార్ మృతి వారి కుటుంబానికి ఎంతో లోటు అని, వారి కుటుంబానికి వినుకొండ ఫోటోగ్రాఫర్స్ అండగా ఉంటారు అని తెలియజేశారు, సమావేశానికి ముఖ్య అతిథి గా వచ్చిన పట్టణ %ఎఱ% సాంబశివరావు మాట్లాడుతూ, వివాహాది శుభకార్యాలు కోసం వెళ్లి వస్తూ ఫోటోగ్రాఫర్స్ బైక్ ప్రమాదా లకు గురికావడం చాలా బాధాకరం అని ఫోటోగ్రాఫర్స్ మరింత జాగ్రత్తలు తీసుకోవాలి అని,రోడ్డు ప్రమాద%శీ% లో మరణించిన వినోద్ కుటుంబానికి తన వంతు సహాయం గా 10,000 వేల రూపాయలు మృతిని భార్య రూప, పిల్లలు సంజయ్, ధనుశ్రీ లకు అందించారు,అంతేకాక భవిష్యత్తు లో పిల్లల చదువుకు సహాయం అందిస్తాను అని తెలిపారు. అనంతరం ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ తరుపున 72,500 ఫోటోగ్రాఫర్ కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ సెక్రెటరీ శ్రీకాంత్ రాయల్, శ్యామ్, మల్లికార్జున్, గణేష్, వెంకటేష్, నాని, నాగూరు, బ్రహ్మం, కన్నయ్య, ఇమ్మనియోలు, నాగరాజు రఫీ, అయ్యప్ప, గోపి, తదితరులు పాల్గొన్నారు.

# తెదేపాను రాజకీయంగా భూస్థాపితం చేస్తాం

- ముఖ్యమంత్రి పై దాడికి ఆ ముగ్గురిదే బాధ్యత
- దమ్ముంటే బ్యాలెట్ ద్వారా ఎదుర్కోండి
- జగన్‌పై దాడిని ఖండిస్తూ అంబటి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** విజయవాడ నడిబొడ్డులో శనివారం రాత్రి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై జరిగిన రాళ్ల దాడికి చంద్రబాబు నాయుడు, లోకేష్, పవన్ లదే బాధ్యతని, రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని కచ్చితంగా భూస్థాపితం చేస్తామని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు హెచ్చరించారు. జగన్మోహన్ రెడ్డి పై జరిగిన దాడిని ఖండిస్తూ ఆదివారం నియోజకవర్గ కార్యాలయం నుండి గడియార స్తంభం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రానున్న ఎన్నికల్లో ఓటమి పాలవుతుందని తెలిసే ఇలాంటి కుట్రలకు పాల్పడుతోందని విమర్శించారు. దమ్ముంటే ప్రజాస్వామ్యబద్ధంగా బ్యాలెట్ ద్వారా జగన్మోహన్ రెడ్డిని ఎదుర్కోవాలని ఆయన సూచించారు. చంద్రబాబు నాయుడు హింసను ప్రోత్సహిస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. అధికారంలోకి రాలేనని ఫ్రస్టేషన్ లోనే రాళ్ల దాడి చేయించారని విమర్శించారు. ప్రజాస్వామ్య చరిత్రలో ఇది దుర్దినం అన్నారు. ప్రశాంతంగా, అప్రతిహతంగా జరుగుతున్న మేమంతా సిద్ధం యాత్ర కు ప్రజలు నీరాజనం పడుతున్నారన్నారు.



ఏ జిల్లా కి వెళ్లినా జగన్ కు ప్రజాదరణ మెరుగు పడుతూనే ఉందన్నారు. ఇది చూసి ఓర్వలేక కూటమి ఇలాంటి కుట్రలకు పాల్పడుతోందని దుయ్యబట్టారు. ముందుగా వైఎస్ఆర్సిపి కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి, కార్యాలయం నుంచి తాలూకా సెంటర్ కు వరకు వెళ్లి అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గడియార స్తంభం మీదగా తిరిగి ర్యాలీ కార్యాలయానికి చేరింది. ఈ ర్యాలీలో గుంటూరు ఏఎంసీ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, ఎఎంసి చైర్మన్ పెండెం బాబురావు, పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలకా జైపాల్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ర్యాలీలో శ్రేణులు కార్యకర్తలు జై జగన్ జై జగన్ అంటూ నినదించారు. డౌన్ డౌన్ చంద్రబాబునాయుడు అంటూ దిక్కులు పిక్కటిల్లేలా నినాదాలు చేశారు. మున్సిపల్ నాయకులు చలంచర్ల సాంబశివరావు, వైయస్సార్ సిపి పట్టణ పార్టీ అధ్యక్షులు సహారా మౌలాలి, పూర్వ గ్రంథాలయాల సంస్థ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి , స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు వైయస్సార్సీపి అనుబంధ మలక సంఘాల నేతలు తదితరులున్నారు.

## తాడికొండలో వైసీపీ నేతలు నిరసన

**తాడికొండ మేజర్ న్యూస్ :** ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా విజయవాడ నగరంలో వైఎస్ఆర్ సీపీ అధినేత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై రాళ్ల దాడిని నిరసిస్తూ ఆదివారం నియోజకవర్గ కేంద్రమైన తాడికొండ పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద వైఎస్ఆర్సిపి నాయకులు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన చేపట్టారు. జగన్మోహన్ రెడ్డి పై చేసిన దాడిని పిరికిపంద చర్యగా అభివర్ణించారు. దాడులను ఖండించారు . ప్రజాస్వామ్యంలో దాడులు సరికాదన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు తోకల సరోజిని, షేక్ మందూరి హుస్సేన్, బెజ్జం సాయి ప్రసాద్, వంగా పోలా రెడ్డి, కందుల బాబు, పులి రమేష్ పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆలోచనా విధానమే జగనన్న మార్గం

- ప్రభుత్వ విప్, కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి , డొక్కా

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

భిన్నత్వంలో ఏకత్వం గల భారతదేశం, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కారణంగా ప్రపంచంలోనే అదిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా విరాజిల్లుతున్నట్లు ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి వెల్లడించారు. ప్రపంచ దేశాలలోనే అగ్రగామి దేశంగా నిలబడటానికి ప్రధాన కారణం మన రాజ్యాంగమేనని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మహనీయుడైన అంబేద్కర్ ఆలోచనా విధానంతో ముందుకు సాగుతూ అణగారిన వర్గాలకు ఆశాజ్యోతిగా మారి అట్టడుగున ఉన్న వారిని అందలమెక్కిస్తున్నారని కొనియాడారు. భారతరత్న, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు బృందావన్ గార్డెన్స్‌లోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఎస్సీ నేత ఆలా కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా పార్టీ అధ్యక్షుడు డొక్కా మాణిక్యవరప్రసాద్, జీడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు (లాలుపురం రాము), రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షుడు మందపాటి శేషగిరిరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్ తదితరులతో కలిసి లేళ్ళ అప్పిరెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం లేళ్ళ అప్పిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ, కులం, మతం, ప్రాంతాలకు అతీతంగా భారతీయులందరికీ ఉమ్మడి పవిత్ర గ్రంథాన్ని అందించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చూపించిన బాట అందరికి ఆదర్శనీయం అన్నారు. వర్ణవివక్ష, కులవివక్షలను రూపుమాపేందుకు అంబేద్కర్ రాజ్యాంగం రూపంలో మన దేశానికి ఒక తారకమంత్రం ఇచ్చారని చెప్పారు. భారతదేశంలో విభిన్న కులాలు, మతాలు, ప్రాంతాలు ఉన్నప్పటికి వారందరూ కలసిమెలసి సహజీవనం చేయగలుగుతున్నారంటే అందుకు అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే కారణమన్నారు. సమానత్వాన్ని సాధించేందుకు ఎనలేని కృషి చేసిన మహనీయుడిగా అంబేద్కర్‌ను అందరూ స్మరించుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ అంబేద్కర్ ఆశయాలనే తన ఆశయాలుగా మలచుకుని ఆయన కలలుగన్న సమానత్వ సమాజ స్థాపన దిశగా ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. అందులో భాగంగా సమాజంలో నిరాదరణకు గురై నిరుపేదలుగా మగ్గుతున్న లక్షలాది కుటుంబాల ఇళ్ళ తలుపులు తట్టి మరీ వారికి లబ్ధి చేకూర్చినట్లు చెప్పారు. సమానత్వ సాధనకు పేదరికం పెద్ద అవరోధం అన్న వాస్తవాన్ని గుర్తించి రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు ముఖ్యమంత్రి వైయస్ జగన్ చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలోనే తమకు ఇంతగా మేలు చేసిన వైయస్ జగనే మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని అణగారిన బడుగు బలహీన వర్గాలన్నీ మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ నేపథ్యంలో రాజ్యాంగ పరిరక్షణ దిశగా పరిపాలన చేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కు అండగా నిలబడతామని ప్రతి ఒక్కరూ ప్రతినబూనడం ద్వారా అంబేద్కర్‌కు నిజమైన నివాళి అర్పించాలని లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు. డొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ, రాష్ట్రంలో వైయస్ జగన్ నేతృత్వంలో ఇటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, అటు ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సమ సమానత్వ సాధనకు ఎంతగానో కృషి చేస్తున్నాయని తెలిపారు. ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందిన బాబా సాహెబ్ అంబేద్కర్ మన జీవితంలో ఒక భాగంగా మారిపోయారని అభిప్రాయపడ్డారు. ప్రపంచంలోనే భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా మనగలగడానికి ప్రధాన కారణం అంబేద్కర్ అని కీర్తించారు. ఆయన ఆశయాలను వైయస్ జగన్ నేతృత్వంలో తామంతా సంఘటితంగా ముందుకు తీసుకువెళ్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, కార్పొరేటర్లు ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి), షేక్ రోషన్, పడాల సుబ్బారెడ్డి, అంబేద్కర్, బూసి రాజలత, గేదెల రమేష్, బోడపాటి కిషోర్, మోతుకూరి వెంకటరత్నం, గీతా మందిరం ఛైర్మన్ వెలుగూరి రత్నప్రసాద్, నవ్యాంధ్ర యమ్మార్పీయస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరిశపోగు శ్రీనివాసరావు, పార్టీ నేతలు అంగడి శ్రీనివాసరావు, ఉడతా కృష్ణ, అత్తోట జోసెఫ్, నూనె ఉమామహేశ్వరరెడ్డి, పానుగంటి చైతన్య, ఓర్చు శ్రీనివాసరావు, ఆనం సంజీవరెడ్డి, మాదాసు కిరణ్, ఆలా కిరణ్, కాటూరి విజయ్, మహేంద్ర గులేచ, మిర్చి యార్డు డైరెక్టర్లు కొత్తపల్లి శివసాంబిరెడ్డి, కొత్తపేట సతీష్, షేక్ రబ్బానీ, కౌండిన్య, బైరెడ్డి రవీంద్రారెడ్డి, రెడ్డి కోటేశ్వరరావు, మాదాసు భాగ్యారావు, గనిక జాన్సీ, వెంకాయమ్మ, విజయారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీలకు మేలు చేసింది తెలుగుదేశం ప్రభుత్వమే

**సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్:** సత్తెనపల్లి పట్టణం, కాకతీయ కల్యాణ మండపం నందు ముస్లిం మైనారిటీ, నూర్ భాషాల నియోజకవర్గ ఆత్మీయ సమావేశం%శీ% జరిగింది. ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ, మాజీ శాసన మండలి చైర్మన్ షరీఫ్ లు హాజరయ్యారు. తౌలుత అబ్దుల్ కలామ్ ఆజాద్, లాల్ జాన్ బాషా చిత్రపటాలకు వారు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో "కన్నా" మాట్లాడుతూ.. ముస్లిం అంటే మతం కాదు... మానవత్వం.. అలాంటిది జగన్ రెడ్డి ప్రభుత్వంలో ముస్లింలను అంధకారంలోకి నెట్టేశారు. రాష్ట్రంలో ముస్లింలను బానిసలుగా మార్చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ... వైసిపి హాయంలో రంజాన్ తోఫా లేదు. మైనారిటీలకు విదేశీ విద్యను దూరం చేశారు. ప్రాథమిక విద్యకు సైతం దూరం చేసిన ఘనుడు ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి. రాష్ట్ర వ్యాప్తంగా మైనారిటీలపై అక్రమ కేసులు దాడులు హత్యలు చేసిన ఘనత ఈ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకే



దక్కుతుంది. పాదయాత్రలో ముస్లిం మైనారిటీ వర్గాలకు ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కారు. రాష్ట్ర వ్యాప్తంగా మైనారిటీలను నిర్వీర్యం చేసి వారి జీవితాలతో ఆటలాడుకున్న సైకో ముఖ్యమంత్రిగా చరిత్రలో మిగిలిపోతాడు. షాది ఖానా ఎక్కడ మైనారిటీ నిధులు ఎక్కడ దుకాణ్ మఖాన్ పథకం ఎక్కడ. ఆఖరికి పథకాల పేరుతో కూడా ప్రజల్ని మోసం చేసి పథకాల డబ్బుల్ని సైతం తన ఖాతాలో జమ చేసుకున్నాడు. గత ఎన్నికల్లో కోడి కత్తి డ్రామా తెరలేపి ఇప్పుడు మరలా కొత్తగా గులకరాయి డ్రామా ఆడుతున్నాడు. జగన్ ఇంక నీ పని అయిపోయింది... నువ్వు ఎన్ని డ్రామాలు చేసినా ప్రజలు ఎవరు నమ్మే పరిస్థితుల్లో లేరు... మీ అందరికీ మంచి జరగాలన్నా..తిరిగి మరల పథకాలు అన్నిటినీ పొందాలన్నా... కార్పొరేషన్ లోన్లు తెచ్చుకోవాలన్న...రాష్ట్రం అభివృద్ధి పదంలో నడవాలన్నా ...తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమికి ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో షరీఫ్ మాట్లాడుతూ... ఈ ప్రభుత్వం వల్ల మనకు ఒరిగింది ఏమీ లేదు.ముస్లిం మైనారిటీలకు మేలు చేసిన ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది తెలుగుదేశం ప్రభుత్వం మాత్రమే నని అందరూ గుర్తుపెట్టు

- "నారా హమారా".. "కన్నా హమారా"
- అంటూ సాగిన సమావేశం

కోవాలన్నారు. ఈ సైకో జగన్ రెడ్డి వచ్చిన తర్వాత మన ముస్లింల మీద దాడులు హత్యలు మానభంగాలు అన్ని పెరిగిపోయాయి. వ్యవస్థ మొత్తం నిర్వీర్యం అయిపోయింది. మనకి ఉన్న అన్ని పథకాలు రద్దు చేసింది ప్రభుత్వం. మన కార్పొరేషన్ల చెందిన డబ్బులు మొత్తం వాళ్ళ ఖాతాలో జమ చేసుకున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే మన పైన దాడులు జరుపుతూ అక్రమ కేసులు పెడుతూ జైల్లో వేస్తున్నారు. వీటన్నిటిని నిర్మూలించాలన్న తిరిగి మరలా మనం అభివృద్ధి చెందాలన్నా తెలుగుదేశం కూటమి ప్రభుత్వంతోనే ఇది సాధ్యమవుతుంది. కాబట్టి మనమంతా తెలుగుదేశం జనసేన బిజెపి కూటమికి ఓట్లు వేసి అఖండ మెజారిటీ తోటి గెలిపించాలని కోరుతున్నానని షరీఫ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల, గ్రామ, మైనారిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# సీఎం జగన్ పై హత్యాయత్నం పిరికిపందల చర్య : ఎమ్మెల్యే నంబూరు



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** విజయవాడలో సీఎం వైఎస్ జగన్ పై హత్యాయత్నం పిరికిపందల చర్య అని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. కేవలం సీఎం జగన్ కు ప్రజల్లో ఉన్న ఆప్యాయత వల్ల వస్తున్న జనాదరణను తట్టుకోలేక ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయం చూసి విద్యుత్ లేని సమయంలో ప్రీ ప్లాన్ గా సీఎం జగన్ గారిపై ప్రతిపక్షాలు దాడి చేయించాయన్నారు. ముఖ్యమంత్రిపై దాడి జరిగితే కనీసం సానుభూతి చూపించకుండా డ్రామాలు అంటూ మాట్లాడుతున్న టీడీపీ నేతలపై మండిపడ్డారు. అలాంటి సానుభూతి డ్రామాలు చంద్రబాబుకు అలవాటేనన్నారు. గతంలో అలిపిరిలో కూడా దాడి చేయించుకొని ముందస్తు ఎన్నికలకు వెళ్లారన్నారు. అయినా ప్రజలు చంద్రబాబును తిరస్కరించారన్నారు. అందుకే ఎప్పటికప్పుడు పొత్తులతో పూట గడుపుతుంటారని విమర్శించారు. సీఎం జగన్ పై దాడి చేసిన వారిని వెంటనే గుర్తించి తగిన శిక్ష పడేలా చూడాలని డిమాండ్ చేశారు.

## జగన్‌రెడ్డి పాలనలో అంబేద్కర్ ఆశయాలకు తూట్లు

**అమరావతి రైతుల ఇళ్ళ వద్ద అంబేద్కర్ జయంతి ఉత్సవాలు**




**తుళ్లూరు మేజర్ న్యూస్ :** జగన్ రెడ్డి పాలనలో అమరావతి రైతులకు తీవ్రంగా అన్యాయం చేశారని అమరావతి రైతులు మహిళలు మండిపడ్డారు ఆదివారం తుళ్ళూరులో బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగాపూలమాలలు వేసి నివాళులర్పించారు.స్వతంత్రభారత మార్గదర్శి, మహనీయుడైన అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడిచిన నిరంకుశ పాలకుడు ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతిగా బాబాసాహెబ్ ప్రవచించిన మార్గాల్లో గత ప్రభుత్వాలు వారికోసం ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను జగన్ తుంగలోకి తొక్కారని వాపోయారు. అదేవిధంగా అమరావతి రైతుల పట్ల జగన్ రెడ్డి వ్యవహరించారని ఆక్రోషం వెళ్లగక్కారు . ఈ సందర్భంగా అంబేద్కర్ చేసిన సేవలు కొనియాడుతూ పేదల అభ్యున్నతికి నిరంతరం పాటు పడిన స్ఫూర్తిప్రదాత బాబాసాహెబ్ అని అమరావతి రైతు కొనియాడారు కార్యక్రమంలో అమరావతి రైతులు మహిళలు పాల్గొన్నారు.

## ఎన్నికల పిఓ, ఏపిఓల శిక్షణ సెంటర్‌ను పరిశీలించిన కమిషనర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

వచ్చే నెలలో జరిగే సాధారణ ఎన్నికలకు సంబంధించి గుంటూరు తూర్పు నియోజకవర్గంలో పి.ఓ లు మరియు ఏ.పి.ఓలుగా ఎన్నికల విధులు కేటాయించబడిన వారికి ఈ నెల 15 మరియు 16 తారీఖులలో తొలివిడత ట్రైనింగ్ ను ఏ.సి కళాశాల నందు ఏర్పాటు చేయగా సదరు నిర్వహణ ఏర్పాట్లను ఆదివారం అధికారులతో కలిసి కమీషనర్ పరిశీలించి తీసుకోవాల్సిన చర్యల పై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మరియు రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ, ఎన్నికల కమీషన్ వారి ఆదేశాల మేరకు పి.ఓలు మరియు ఏ.పి.ఓ లుగా విధులు కేటాయించబడిన వారికి ఈ నెల 15,16 తారీఖులలో ఏ.సి కాలేజిలోని మొదటి అంతస్తునందలి లైబ్రరీ బిల్డింగ్ నందు మాస్టర్ ట్రైనర్ల ద్వారా ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియచేశారు. శిక్షణకు హాజరయ్యే పి.ఓ మరియు ఏ.పి.ఓ ల హాజరు ఉదయం మరియు మధ్యాహ్నం తప్పనిసరిగా స్వీకరించుట జరుగుతుందని, కావున విధులు కేటాయించబడిన తేదీలలో విధిగా శిక్షణ తరగతులకు హాజరు కావాలన్నారు. శిక్షణ తరగతులకు హాజరయ్యే వారి కొరకు రూముల వారీగా ప్రత్యేక టేబుల్స్ మరియు సిబ్బందిని కేటాయిస్తూ ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశామన్నారు. అలాగే ఇంజనీరింగ్ అధికారులు విద్యుత్, శిక్షణకు యల్.ఈ.డి టి.వి లు త్రాగు నీరు వంటి మౌలిక సదుపాయాలు మరియు సదుపాయాలూ ఏర్పాటు చేయాలన్నారు. పట్టణ ప్రణాళిక విభాగం వారు ఏ.సి కాలేజ్ ప్రధాన గేటు దగ్గర సమాచార బ్యానర్లను, గేటు నుండి రూముల వరకు సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. శానిటరీ విభాగం వారు రూములు టాయిలెట్ లను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. సదరు కార్యక్రమంలో ఏ.ఆర్.ఓ వెంకట లక్ష్మి,సిటీ ప్లానర్ ప్రదీప్,డి.ఈ.ఈ రమేష్ బాబు, ఏ.ఈ సునీల్, యస్.యన్. ప్రసాద్, పద్మనాభరావు, శివన్నారాయణ, రెహమాన్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాధరణ ఓర్వలేకే జగన్ పై దాడి : కారంపూడి వైసీపీ నాయకులు

**కారంపూడి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రజల నుండి వస్తున్న ఆదరణ ఓర్వలేకే టిడిపి, బిజెపి, జనసేన నాయకులు ఇలాంటి నీచ పనులకు పాల్పడుతున్నారని వైసీపీ నాయకులు ఎంపిపి బొమ్మిన . సావిత్రి అల్లయ్య, మైనారిటీ నాయకులు షేక్. అక్బర్, దళిత నాయకుడు కొమ్ము. చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజల ఆదరణ ఉన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై దాడికి పాల్పడటం నీతిమాలిన చర్య అని, దమ్ముంటే ప్రజాక్షేత్రంలో తేల్చుకోవాలే తప్ప దాడులతో వైసిపి నాయకులను భయపెట్టాలని చూస్తే ఒక్క కార్యకర్త కూడా భయపడడని ఈ విషయాన్ని ఎన్డీఏ కూటమి నాయకులు అర్థం చేసుకుంటే



మంచిదని వారన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఎన్నికల కమిషన్ చర్యలు చేపట్టాలని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మరింత కట్టుదిట్టమైన భద్రతను కల్పించాలని ఈ సందర్భంగా వారు కోరారు. టిడిపి నాయకులు చంద్రబాబు నాయుడు కి మొదటి నుండి ఇలాంటి నీచమైన అలవాట్లు ఉన్నాయని, గతంలో పిల్లనిచ్చిన మామనే వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు మహనీయుడని వారన్నారు. చంద్రబాబుకు వెన్నుపోటు పొడవటం లో గిన్నిస్ బుక్ లో స్థానం కల్పించవచ్చని ఈ సందర్భంగా వారన్నారు. జరిగిన దాడిని ప్రజలు ముక్తకంఠంతో ఖండిస్తున్నారని, తెలుగుదేశం,బిజెపి, జనసేన నాయకులకు రానున్న ఎన్నికల్లో ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని, మళ్లీ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా జూలై నెలలో ప్రమాణ స్వీకారం చేయడం గ్యారెంటీ అని వారి సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాతూరి. రామిరెడ్డి,అంతరగడ్డ. ఏసోబు, కాళే. రాంబాబు, చల్లా. ప్రసాదు,మర్రి. శేషయ్య, జొన్నలగడ్డ.శ్రీను, బొంకూరు. నాగేశ్వరరావు, సయ్యద్. సాజన్,యాసిన్, భాష ఇనుపరాజు పల్లి. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నాడు కోడికత్తి నేడు నెత్తికి రాయి.. ఏమిటీ డ్రామాలు

**మాచర్ల తెదేపా అభ్యర్థి బ్రహ్మారెడ్డి విమర్శ**

**మాచర్ల, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బస్సు యాత్రకు ప్రజాస్పందన లేకపోవడంతో తన మీడియా ఆధ్వర్యంలో నెత్తికి రాయి డ్రామాను జగన్మోహన్ రెడ్డి మొదలు పెట్టారని, మాచర్ల నియోజకవర్గం ఎన్డీఏ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. గడచిన ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి కోడి కత్తి, బాబాయ్ హత్య అంటూ ప్రత్యర్థులపై నిందల మోపి అధికారంలోకి వచ్చాడని అన్నారు. నాలుగు రోజులలో సంచలన సంఘటనలు జరుగుతాయని రాష్ట్రంలో ఎన్నికల మూడ్ ను మారుస్తాయి అంటూ వైసిపి నేత అవుతూ శ్రీధర్ రెడ్డి సోషల్ మీడియా వేదికగా ప్రకటించిన నాలుగో రోజు క్యాట్ బాల్ సంఘటన జరిగిందని ఇది డ్రామాలో భాగం కాదా అని ప్రశ్నించారు. ఘటన జరిగిన నాలుగో నిమిషానికే సాక్షి మీడియాలో క్యాట్ బాల్ తో దాడి చేశారని ఎలా చెప్పగలిగారు అని ప్రశ్నించారు. దాడి జరిగినప్పుడు చుట్టూ వైసిపి కార్యకర్తలు పోలీసులే ఉన్నారని నిందితులను ఎందుకు పట్టుకోలేకపోయారని అది మీరు చేసిన కుట్ర కాబట్టే కదా అని ప్రశ్నించారు. క్యాట్ బాల్



తో కొడితే సరిగ్గా కనుబొమ్మల పైనే ఎలా తగులుతుందని ఈ విషయంపై ప్రజలకు అవగాహన ఉందని అన్నారు. ముఖ్యమంత్రి పై జరిగిన దాడి పూర్తిగా విజయవాడ సిపి వైఫల్యం అని అన్నారు. గుర్తు తెలియని వ్యక్తి రాళ్లు విసురుతుంటే భద్రతా వలయం ఏం చేస్తుందని ప్రశ్నించారు. విజయవాడ పర్యటనలో మూడు గంటలు విద్యుత్ కోత విధించారని సీఎం పర్యటనకి కరెంటు ఇవ్వలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందా అని, చీకటిలో ముఖ్యమంత్రి రోడ్ షోకు ఎలా అనుమతిచ్చారని, ఇది కుట్రలో భాగస్వామ్యం కాదా అని ప్రశ్నించారు. విజయవాడలో రాత్రి 7 గంటలకు కరెంటు తీసివేయడం రాత్రి 8:10 దాడి అంటూ ప్రచారం చేసుకోవడం రాత్రి 11 గంటలకు కుటుంబ సమేతంగా ఆసుపత్రికి వెళ్ళడం ఇదంతా సానుభూతి కోసం కాదా అని అడిగారు. జగన్మోహన్ రెడ్డి చేపట్టిన ప్రచార కార్యక్రమంలో తీవ్ర వ్యతిరేకత రావటంతోనే కొత్త డ్రామాలకు తెరతీసారని విమర్శించారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో చెప్పుకోవడానికి ఒక మంచి పనిలేదని ఒక పరిశ్రమ లేదని ఒక ప్రాజెక్టు పూర్తి చేయలేదని రాష్ట్ర పురోగతిని సైతం బలి చేశారని అరాచకంతో ఆంధ్రప్రదేశ్ ను అగాధంలోకి నెట్టారని వాపోయారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను అదుపులో పెట్టలేని డిజిపి, సి ఎస్ ను వెంటనే విధులు నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. వైసీపీ డ్రామాలను నమ్మే స్థితిలో ప్రజలు లేరని గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని బ్రహ్మారెడ్డి అన్నారు.

## రానున్న ఎన్నికల్లో బీసీలందరూ జగన్ కు అండగా నిలవాలి -అంజిరేకుల అధిశేషులు

- పదవులు అనుభవించి పార్టీకి ద్రోహం చేసిన జంగా బీసీల ఓట్లు అడిగే హక్కు లేదు
- జగన్ పై జరిగిన దాడిని ఖండించిన నాయకులు
- జయహో బీసీ సభలు పెట్టే అర్హత టిడిపికి లేదు



**గురజాల,మేజర్ న్యూస్ :** రానున్న సార్వత్రిక ఎన్నికలలో బీసీ లందరూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అండగా ఉండాలని బీసీ వెల్ఫేర్ జేఏసీ స్టేట్ ప్రెసిడెంట్ అంజి రేకుల ఆదిశేషులు పిలుపునిచ్చారు. పట్టణంలోని షాదిఖానా లో ఆదివారం బీసీల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అఖిల భారతీయ రాష్ట్ర యాదవ మహా సభ పల్నాడు జిల్లా అధ్యక్షులు సిద్ధాడపు గాంధీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అధిశేషులు ఆయన మాట్లాడుతూ పల్నాడు చరిత్రలో నరసరావుపేట పార్లమెంట్ ఏర్పడిన దగ్గర నుండి ఏ రాజకీయ పార్టీ బీసీలకు పార్లమెంట్ సీట్ కేటాయించలేదని కానీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బీసీ అభ్యర్థి అయిన పాలబోయిన అనిల్ కుమార్ యాదవ్ ను అభ్యర్థిగా ప్రకటించడం హర్షనియమని అన్నారు. బీసీ అభ్యర్థికి సీటు ఇచ్చినందుకు గాను మన బీసీ లందరూ అనిల్ కుమార్ యాదవ్ ని గెలిపించుకొని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కానుగాక ఇవ్వాలని అన్నారు. బీసీ వ్యక్తిపై బీసీలకు సీటు కేటాయించని తెలుగుదేశం పార్టీ జయహో బీసీ సభలు పెట్టే అర్హత లేదని, తెలుగుదేశం పార్టీ బీసీలకు 26 సీట్లు ఇస్తే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 48 సీట్లు ఇచ్చి బీసీల పార్టీగా గుర్తింపు పొందిందని తెలిపారు. స్వార్థంతో పార్టీ మారిన జంగా పదవులు అనుభవించి... తన కుటుంబానికి పదవులు తెచ్చుకొని ఆర్థికంగా ఎదిగి బీసీలకు వెన్నుపోటు పొడిచి పార్టీ మారడం సిగ్గుచేటని విమర్శించారు. బీసీ అభ్యర్థికి కాకుండా ఓసి అభ్యర్థికి ఓటు వేయమని ఏ విధంగా అడుగుతారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై శనివారం రాత్రి జరిగిన దాడిని ఖండించారు. ఈ విలేకరుల సమావేశంలో గూడూరి నాని ముదిరాజ్, ఇంటూరి బాజ్జి, లలిత్ ప్రజాపత్, పల్లెపు ప్రసాద్, వేముల శ్రీనివాసరావు, చల్లా రవి, ముద్దుల నాగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**పెదకాకాని మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పెదకాకానిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి మండల తెలుగుదేశం పార్టీ మండల కాంగ్రెస్ పార్టీ మండల వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జై భారత్ నేషనల్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం వక్తలు మాట్లాడుతూ అస్వృశ్యత అంటరానితనం నిర్మూలనే ధ్యేయంగా ఆయన భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేశారని ఓటు ద్వారా అందరూ సమానమే అని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు .

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుక



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు రూరల్ మండలం జొన్నలగడ్డ గ్రామం లో ఆదివారం రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు మాజీ ఉప సర్పంచ్ వంగా నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ఉప సర్పంచ్ నామా శ్రీనివాసరావు, మాజీ ఉప సర్పంచ్ వంగా నవీన్ రెడ్డి, వార్డ్ మెంబర్లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ స్వప్న, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కి ఘనంగా నివాళులు అర్పించిన "కన్నా"





**సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్:** సత్తెనపల్లి పట్టణం, రఘురామ్ నగర్ ప్రజా వేదిక నందు, పట్టణంలోని తాలూకా సెంటర్లో గల భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు మాజీ మంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో "కన్నా" మాట్లాడుతూ..భారత రాజ్యాంగ రూపకర్త, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరగని కృషిచేసిన మహానుభావుడు, అంటరానితనం వివక్షలపై అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు, దేశ ప్రజలందరికీ.స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వంతో పాటు సాంఘిక, ఆర్థిక, రాజకీయ సమ న్యాయం చేకూర్చేందుకు కృషిచేసిన రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాశయుడని కొనియా డారు. ఆయన ఆదర్శాలను, ఆశయాలను ఆచరణలోకి తీసుకురావడమే ఆ మహనీయునికి మనం అందించే అసలైన నివాళి అని కన్నా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల, నాయకులు దళిత నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బీసీ సంఘాల ఆధ్వర్యంలో....** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ని బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు కంటు వెంకటరామయ్య. ప్రత్తిపాటి హరే కృష్ణ. కుమ్మరి దస్తగిరి. గుంటూరు గోవిందు. పిల్లుట్ల ఆంజనేయులు. పిక్కిలి శివ. గొట్టం వెంకటేష్. చావల వెంకటేశ్వర్లు. బడిగంశుల మస్తాన్ రావు, దుద్దుల జగన్నాథం. సత్తెనపల్లి హరిబాబు. చింతపల్లి లాజరు. షేక్. జీనియస్ టైలర్ పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో...** సత్తెనపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలో ఆయన చిత్రపటమునకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఎం లీలా కుమారి సంపాదకులు బాబాసాహెబ్ జీవితానికి సంబంధించిన జై భీమ్ పుస్తకమును కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ భాషా ఆవిష్కరించారు. దళిత మహాసభ ఉపాధ్యక్షులు కొరబండ ఆంటోనీకి బాబా సాహెబ్ అంబేద్కర్ పుస్తకాన్ని బహుకరించారు. తదుపరి పట్టణ పార్టీ అధ్యక్షులు దాసరి జ్ఞానరాజ్ పాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్త లక్ష్మయ్య, దళిత బహుజన ఉపాధ్యక్షులు కొరబండ ఆంథోనీ, సీనియర్ నాయకులు చాంద్ బాషా, నాయకులు కోట ఆనంద్, సిద్దెల మోహన్ రావు, జెట్టి శేఖర్, జి కన్నా, షేక్ నన్నే, గుజ్జర్లపూడి అబ్రహం పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆహ్వానితులు న్యాయవాది మర్రి సుబ్బారెడ్డి హాజరై అంబేద్కర్ కు ఘన నివాళులర్పించారు.

**జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) ఆధ్వర్యంలో...** ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలు, ఆలోచనలు జైభీమ్ రావ్ భారత్ పార్టీ ద్వారానే సాధ్యం అవుతుందని జైభీమ్ రావ్ భారత్ పార్టీ సత్తెనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి, పార్టీ జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ పేర్కొన్నారు. అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా ఆదివారం సత్తెనపల్లి 8 వ వార్డు, అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన జయంతి వేడుకల్లో ఆయన మాట్లాడారు. ఈ నేపథ్యంలో పేదలకు అల్పాహారం, చీరలను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు మహంకాళి వెంకట్రావ్, దాసరి వెంకటేశ్వర్లు, దుగ్గి విజయ్ కుమార్, కొరబండి రాబర్ట్ పాల్గొన్నారు.

# మైనారిటీ లకు మేలు చేసింది తెలుగుదేశం ప్రభుత్వమే.

## "నారా హమారా"...."కన్నా హమారా" అంటూ సాగిన సమావేశం

**సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్:** సత్తెనపల్లి పట్టణం, కాకతీయ కల్యాణ మండపం నందు ముస్లిం మైనారిటీ, నూర్ భాషాల నియోజకవర్గ ఆత్మీయ సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ, మాజీ శాసన మండలి చైర్మన్ షరీఫ్ లు హాజరయ్యారు. తొలుత అబ్దుల్ కలామ్ ఆజాద్, లాల్ జాన్ బాషా చిత్రపటాలకు వారు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో "కన్నా" మాట్లాడుతూ.. ముస్లిం అంటే మతం కాదు... మానవత్వం....అలాంటిది జగన్ రెడ్డి ప్రభుత్వంలో ముస్లింలను అంధకారంలోకి నెట్టేశారు. రాష్ట్రంలో ముస్లింలను బానిసలుగా మార్చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ... వైసిపి హాయంలో రంజాన్ తోఫా లేదు. మైనారిటీలకు విదేశీ విద్యను దూరం చేశారు. ప్రాథమిక విద్యకు సైతం దూరం చేసిన ఘనుడు ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి. రాష్ట్ర వ్యాప్తంగా మైనారిటీలపై అక్రమ కేసులు దాడులు హత్యలు చేసిన ఘనత ఈ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది. పాదయాత్రలో ముస్లిం మైనారిటీ వర్గాలకు ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కారు. రాష్ట్ర వ్యాప్తంగా మైనారిటీలను నిర్వీర్యం చేసి వారి జీవితాలతో ఆటలాడుకున్న సైకో ముఖ్యమంత్రిగా చరిత్రలో మిగిలిపోతాడు. షాది ఖానా ఎక్కడ మైనారిటీ నిధులు ఎక్కడ దుకాణ్ మఖాన్ పథకం ఎక్కడ. ఆఖరికి పథకాల పేరుతో కూడా ప్రజల్ని మోసం చేసి పథకాల డబ్బుల్ని సైతం తన ఖాతాలో జమ చేసుకున్నాడు. గత ఎన్నికల్లో కోడి కత్తి డ్రామా తేరలేపి ఇప్పుడు మరలా కొత్తగా గులకరాయి డ్రామా ఆడుతున్నాడు. జగన్ ఇంక నీ పని అయిపోయింది... నువ్వు ఎన్ని డ్రామాలు చేసినా ప్రజలు ఎవరు నమ్మే పరిస్థితుల్లో లేరు... మీ అందరికీ మంచి జరగాలన్నా..తిరిగి మరల పథకాలు అన్నిటినీ పొందాలన్నా... కార్పొరేషన్ లోన్లు తెచ్చుకోవాలన్న...రాష్ట్రం అభివృద్ధి పదంలో నడవాలన్నా ...తెలుగుదేశం,



జనసేన, బిజెపి కూటమికి ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో షరీఫ్ మాట్లాడుతూ... ఈ ప్రభుత్వం వల్ల మనకు ఒరిగింది ఏమీ లేదు.ముస్లిం మైనారిటీలకు మేలు చేసిన ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది తెలుగుదేశం ప్రభుత్వం మాత్రమే నని అందరూ గుర్తుపెట్టుకోవాలన్నారు. ఈ సైకో జగన్ రెడ్డి వచ్చిన తర్వాత మన ముస్లింల మీద దాడులు హత్యలు మానభంగాలు అన్ని పెరిగిపోయాయి. వ్యవస్థ మొత్తం నిర్వీర్యం అయిపోయింది. మనకి ఉన్న అన్ని పథకాలు రద్దు చేసింది ప్రభుత్వం. మన కార్పొరేషన్ల చెందిన డబ్బులు మొత్తం వాళ్ళ ఖాతాలో జమ చేసుకున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే మన పైన దాడులు జరుపుతూ అక్రమ కేసులు పెడుతూ జైల్లో వేస్తున్నారు. వీటన్నిటిని నిర్మూలించాలన్న తిరిగి మరలా మనం అభివృద్ధి చెందాలన్నా తెలుగుదేశం కూటమి ప్రభుత్వంతోనే ఇది సాధ్యమవుతుంది. కాబట్టి మనమంతా తెలుగుదేశం జనసేన బిజెపి కూటమికి ఓట్లు వేసి అఖండ మెజారిటీ తోటి గెలిపించాలని కోరుతున్నానని షరీఫ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల, గ్రామ, మైనారిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..



## ఎస్విజెపిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా లచ్చు నాయక్

**మాచర్ల టౌన్, మేజర్ న్యూస్:** ఎస్విజెపిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాణావత్ లచ్చు నాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆ సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు గురజాల అప్పారావు చేతుల మీదుగా ఆదివారం నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా లచ్చు నాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన గురజాల అప్పారావుకు కృతజ్ఞతలు తెలిపారు. నిత్యం ప్రజా సేవకు అంకితమై తన పదవికి న్యాయం చేస్తానన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన లచ్చు నాయక్ ను బాణావత్ నాగు నాయక్, చంద్ర నాయక్, రాము నాయక్, బాలు నాయక్ అభినందించారు

# రాజకీయాల్లో దూసుకుపోతున్న వనితలు

## ప్రచారంలో కీలకంగా మారిన మహిళా నేతలు

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:** మహిళలు స్వశక్తితో ఆత్మగౌరవంతో బతకాలంటే చదువు ఎంత ముఖ్యమో..రాజకీయంగా ఎదగాలంటే బలమైన ఆత్మస్థైర్యం కూడా అంతే ముఖ్యం.అలాంటి దృఢ సంకల్పంతో సత్తెనపల్లి స్థానిక రాజకీయాల్లో కొందరు మహిళా నాయకురాళ్ళు తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించి చెరగని ముద్ర వేస్తున్నారు.తాను నమ్మిన నాయకుడి కోసం, పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి రానున్న ఎన్నికల్లో విజయం కోసం పాటుపడుతున్నారు. నేటి రాజకీయాల్లో రాణిస్తున్నారు.ఎన్నికల ప్రచారంలో కీలకంగా మారారు.

**స్థానిక స్టార్ క్యాంపెయినర్ గా గీతా:** ఎన్ని అవరోధాలు ఎదురైనా ముందుకు వెళ్లగల తెగువ,అవమానాలను లెక్కచేయని గుండె ధైర్యం.. లక్ష్యాన్ని చేరుకునే వరకు సడలని పట్టుదల గీతా హసంతి సొంతం.డాక్టర్ మహేశ్వరరెడ్డి తనయగా,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ మహిళా అధ్యక్షురాలిగా అందరికీ సుపరిచితురాలు. వైయస్ రాజశేఖరరెడ్డి అంటే అపారమైన అభిమానమే వైసీపీలో చేరేలా చేశాయి.మంత్రి అంబటి రాంబాబు ప్రోత్సాహంతో పార్లమెంటు మహిళా అధ్యక్షురాలిగా కొనసాగుతూ ప్రస్తుత ఎన్నికల్లో స్థానిక స్టార్ క్యాంపెయినర్ గా పేరు తెచ్చుకున్నారు. అంబటితో పాటుగా బైక్ యాత్రలో పాల్గొంటూ శ్రేణులను ఉత్తేజ పరుస్తున్నారు.అంబటి గెలుపు కోసం శ్రమిస్తున్నారు.ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.

**నిబద్ధత గల కార్యకర్తగా స్వాతి:** ఎలాంటి అంగబలం,అర్ధబలం లేకున్నా కేవలం మంత్రి అంబటి రాంబాబు ప్రోత్సాహంతో మున్సిపల్ కో. ఆప్షన్ సభ్యురాలిగా కొనసాగుతూ కొణతం స్వాతి పట్టణంలో గుర్తింపు తెచ్చుకున్నారు.వైఎస్ జగన్ అంటే అమితమైన అభిమానం ఆమెకు.పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ నిబద్ధత కలిగిన కార్యకర్తగా అందరినీ ఆకట్టుకుంటుంది.గీతా హసంతి వెన్నంటి నడుస్తూ ఈ ఎన్నికల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.వైసీపీ విజయం కోసం ఎన్నికల ప్రచారంలో ప్రజల మధ్య తిరుగుతున్నారు.





గీతా హసంతి, స్వాతి, తులసి

**పార్టీయే ప్రాణంగా.. తులసి ..** యెల్లినేడి లక్ష్మి తులసి.. తెలుగుదేశం పార్టీపై గుండెల నిండా అభిమానం నింపుకున్న మహిళా నేత.పార్టీ అధికారంలోకి రావాలని,చంద్రబాబు సీఎం కావాలని యజ్ఞాలు,హోమాలు నిర్వహించారు.నారా లోకేష్ తలపెట్టిన యువ గళం విజయవంతం కావాలని తిరుపతికి కాలినడకన వెళ్ళారు.పార్టీ ఆదేశించిన ప్రతీ కార్యక్రమంలో తమదైన ముద్ర ఉండేలా చూస్తున్నారు.భర్త శ్రీనివాస్ ప్రోత్సాహంతో మాజీ మంత్రి సత్తెనపల్లి టిడిపి అభ్యర్థి కన్నా లక్ష్మి నారాయణ ఆశీస్సులతో పట్టణ మహిళ అధ్యక్షురాలుగా నియమితులయ్యారు.మహిళలను పార్టీకి దగ్గర చేస్తూ,ఎన్నికల ప్రచారంలో దూసుకు పోతున్నారు. ఏదిఏమైనా ఒక పార్టీకి ప్రతినిధులుగా ఉన్న వారు అవతలి పార్టీలలో వున్న మహిళా నాయకురాళ్ళను, ఆయా రాజకీయ పార్టీల వేదికను గౌరవిస్తూనే, పార్టీలకతీతంగా స్త్రీలందరూ ఐక్యంగా నైతిక విలువలు పెంపొందేలా వ్యవహరించాలని, సమస్యలపై పోరాటం జరగాలని ప్రజలు ఆశిస్తున్నారు.ఆయా రాజకీయ పార్టీల ఎజెండాలకు తలాడించే వారుగా కాకుండా స్వతంత్ర భావవ్యక్తీకరణ ద్వారా స్ఫూర్తిదాయకంగా ఉండాలని కోరుతున్నారు.

# ప్రజాదారణ ఓర్వలేకే జగన్‌పై దాడి

## కారంపూడి మీడియా సమావేశంలో వైసిపి నాయకులు

**కారంపూడి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రజల నుండి వస్తున్న ఆదరణ ఓర్వలేకే టిడిపి, బిజెపి, జనసేన నాయకులు ఇలాంటి నీచ పనులకు పాల్పడుతున్నారని వైసీపీ నాయకులు ఎంపిపి బొమ్మిన . సావిత్రిఅల్లయ్య, మైనారిటీ నాయకులు షేక్. అక్బర్, దళిత నాయకుడు కొమ్ము. చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజల ఆదరణ ఉన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై దాడికి పాల్పడటం నీతిమాలిన చర్య అని, దమ్ముంటే ప్రజాక్షేత్రంలో తేల్చుకోవాలే తప్ప దాడులతో వైసిపి నాయకులను భయపెట్టాలని చూస్తే ఒక్క కార్యకర్త కూడా భయపడదని ఈ విషయాన్ని ఎన్డీఏ కూటమి నాయకులు అర్థం చేసుకుంటే మంచిదని వారన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఎన్నికల కమిషన్ చర్యలు చేపట్టాలని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మరింత కట్టుదిట్టమైన భద్రతను కల్పించాలని ఈ సందర్భంగా వారు కోరారు. టిడిపి నాయకులు చంద్రబాబు నాయుడు కి మొదటి నుండి ఇలాంటి నీచమైన అలవాట్లు ఉన్నాయని, గతంలో పిల్లనిచ్చిన మామనే వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు మహానీయుడని వారన్నారు. చంద్రబాబుకు వెన్నుపోటు పొడవటం లో గిన్నిస్ బుక్ లో స్థానం



కల్పించవచ్చని ఈ సందర్భంగా వారన్నారు. జరిగిన దాడిని ప్రజలు ముక్తకంఠంతో ఖండిస్తున్నారని, తెలుగుదేశం,బిజెపి, జనసేన నాయకులకు రానున్న ఎన్నికల్లో ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని, మళ్లీ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా జూలై నెలలో ప్రమాణ స్వీకారం చేయడం గ్యారెంటీ అని వారి సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాతూరి. రామిరెడ్డి,అంతరగడ్డ. ఏసోబు, కాలే. రాంబాబు, చల్లా. ప్రసాదు,మర్రి. శేషయ్య, జొన్నలగడ్డ.శ్రీను, బొంకూరు. నాగేశ్వరరావు, సయ్యద్. సాజన్,యాసిన్, భాష ఇనుపరాజు పల్లి. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి పాలనలో అంబేడ్కర్ ఆశయాలకు తూట్లు: జీవీ ఆంజనేయులు

## అంబేడ్కర్ కు జీవీ ఆంజనేయులు ఘననివాళి

**వినుకొండ మేజర్ న్యూస్:** స్వతంత్రభారత మార్గదర్శి, మహనీయుడైన అంబేడ్కర్ ఆశయాలకు తూట్లు పొడిచిన నిరంకుశ పాలకుడు ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అని తెలుగుదేశం పార్టీ పల్నాడుజిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతిగా బాబాసాహెబ్ ప్రవచించి న మార్గాల్లో గత ప్రభుత్వాలు వారికోసం ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను జగన్ తుంగలోకి తొక్కారని వాపోయారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా వినుకొండ ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు జీవీ. ఈ సందర్భంగా అంబేడ్కర్ చేసిన సేవలు కొనియాడుతూ పేదల అభ్యున్నతికి నిరంతరం పాటు పడిన స్ఫూర్తిప్రదాత బాబాసాహెబ్ అని తెలిపారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగం రచించడమే కాక సామాజికంగా, ఆర్థికంగా వెనకబడిన వారికి రిజర్వేషన్లు కల్పించి వారి పాలిట దేవుడయ్యారన్నారు. ఆ స్ఫూర్తి తరతరాలకు కొనసాగించాలనే బీఆర్ అంబేడ్కర్, జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిస్తామని తెలుగుదేశం పార్టీని స్థాపించినప్పుడే ఎన్టీఆర్ తెలియజేశారన్నారు జీవీ. అదేమార్గంలో చంద్రబాబు స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లను 24% నుంచి 34% పెంచారని, ఎస్సీ ఉప ప్రణాళిక ద్వారా వారి అభ్యున్నతికి బాటలు వేశారని గుర్తు చేశారు. ఆదరణ వంటి పథకలతో రాయితీ రుణాలు, విదేశీవిద్యకు ఆర్థికసాయం అందించి వారి సర్వతోముఖాభివృద్ధికి బలమైన పునాదులు వేసిన పాలకుడు చంద్రబాబు అన్నారు. భవిష్యత్ లోనూ అంబేడ్కర్ ఆశయాలను సాధించాలంటే చంద్రబాబు నాయకత్వాన్ని బలపరచాల్సిన అవసరం ప్రతిఒక్కరిపై



ఉందని పిలుపునిచ్చారు జీవీ. ఒక్కఛాన్స్ అన్న మాట నమ్మి జగన్‌కు అధికారం ఇస్తే రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేకుండా చేయడం దుర్మార్గమని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యం అంటే గుర్తుకు వచ్చేది అంబేడ్కర్ అని.. అలాంటి ప్రజాస్వామ్యాన్ని జగన్ ఖూనీ చేసి వాక్ స్వాతంత్ర్యం లేకుండా చేశారని, ప్రజలపై తప్పుడు కేసులు పెట్టడం, బీసీలు, ఎస్సీలు, ముస్లిం మైనార్టీలపై దాడులు. హత్యలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు జీవీ. నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు అంటూనే వారి ఉప ప్రణాళిక నిధులు మాయం చేయడం ఎంత దుర్మార్గమని ప్రశ్నించారు జీవీ. దేశ రాజకీయ చరిత్రలోనే ఎవరూ చేయనంతగా అంబేడ్కర్ ఆశయాలను నీరుగార్చి అణగదొక్కిన జగన్‌రెడ్డికి ప్రజలే తగిన రీతిలో బుద్ధి చెబుతారన్నారు. అంబేడ్కర్ ఆశయాలకు తెలుగుదేశం, జనసేన, బీజేపీ కట్టుబడి ఉంటాయన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకుడు నిశ్శంకర శ్రీనివాసరావు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, పాల్గొన్నారు.

## నేటి యువత అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పని చేయలి

### కారంపూడి అంబేద్కర్ జయంతి వేడుకల్లో దళిత నాయకులు కొమ్ము.చంద్రశేఖర్



**కారంపూడి, మేజర్ న్యూస్:** నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు కారంపూడి లో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక టూ టౌన్ నందు గల అంబేద్కర్ విగ్రహనికి ఎంపీపీ బొమ్మిన. సావిత్రి అల్లయ్య,దళిత నాయకులు కొమ్ము. చంద్రశేఖర్, కన్నమదాసు సేవా సంఘం అధ్యక్షులు మర్రి. శేషయ్య, దేవస్థాన ట్రస్ట్ బోర్డు చైర్మన్ చల్లా. ప్రసాదు, మైనార్టీ నాయకులు షేక్. అక్బర్,కాలే రాంబాబు, అంతరగడ్డ.ఏసోబు, పాతూరి.రామిరెడ్డి తదితర నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి అత్యుత్తమమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, నేటి యువత అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వారన్నారు. ప్రస్తుతం అత్యుత్తమ పదవులు అంబేద్కర్ రాజ్యాంగ చలవ వల్లేనాని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కమిటీ సభ్యులు కాలే.మల్లేశ్వరరావు, జొన్నలగడ్డ.శ్రీను, రిటైర్డ్ ఉద్యోగి యర్రం. కాంతయ్య, పున్నారావు, మైలా. ఆనందరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల మూల స్తంభం బిఆర్ అంబేద్కర్ ... మెండెం



**తుళ్లూరు మేజర్ న్యూస్.** బిఆర్ అంబేద్కర్ అణగారిన వర్గాలకు మూల స్తంభం లాంటి వారిని మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు నాగరాజు అన్నారు ఆదివారం బోరుపాలెం పెదలంక లో ప్రపంచ మేధావి,రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పెదలంకలో బారీ కేక్ను కట్ చేశారు. తెలుగుయూత్ ఉపాధ్యక్షుడు మెండెం.నాగరాజు ఆధ్వర్యంలో పెదలంకలలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ,నిమ్నజాతులకు నిజమైన వెలుగును నింపి, దళిత జీవితాలలో వెలుగులు ప్రసాదించిన మహనీయుడని అన్నారు ప్రజాస్వామ్య దేశంలో సమాన హెూదాను ,సమాన హక్కులను ఇచ్చిన అంబేద్కర్ యావత్ ప్రపంచానికి దార్శనికుడు అభివర్ణించారు.అంబేద్కర్ చెప్పినట్లు మంచి అద్దాలమేడ నిర్మించటం వలన, ఇంటికి మంచి ఖరీదైన రంగులు వేసినంతమాత్రాన దేశం అభివృద్ధి చెందదు అని, ఏ మనిషి ఐతే నైతికంగా ఎదుగుతాడో అప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది అని అన్నట్లు,ప్రతి ఒక్క దళితుడు విద్యలో చైతన్యం చెందితే దళిత మనుగడ సుఖవంతంగా సాగుతుందన్నారు. ఏ పనీ చేయకుండా ఉచితాలపై ఆధారపడితే మన జీవితాలలో వెలుగు రాదు అని, మన స్వశక్తి పై మనం నిలబడితే మనజీవితాలలో వెలుగు వస్తుందన్నారు.అంబేద్కర్ ఆశయాలను మనసులో నింపుకొని,ఆదర్శాలను వంటిపై ధరించి,విద్య అనే ఆయుధంతో ముందుకెళితే విజయం పరిగెత్తుకుంటూ మనజేబులోకి వస్తుందన్నారు.ఒక చదువుకున్న దళితుడు లక్షలమంది దళితుల జీవితాలలో అక్షర వెలుగును నింపాలని నాగరాజు కోరారు.అనంతరం ఇబ్రహీంపట్నం వద్దగల అమ్మ,నాన్న వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విశ్వజిత్,విజయ్ కుమార్,అమర్థలూరు సాగర్,అమర్తలూరు.మనోజ్,నాగరాజు,పిల్లి.వినోదకుమార్, మెండెం.వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జనాదరణ లేక జగన్ రెడ్డి సానుభూతి డ్రామాలు: జీవీ ఆంజనేయులు



**వినుకొండ మేజర్ న్యూస్:** రాష్ట్రంలో పూర్తిగా జనాదరణ కోల్పోయిన సీఎం జగన్, వైకాపా ఎన్నికల సమయంలో మళ్లీ సానుభూతి డ్రామాలకు తెరలేపారని తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్య క్షుడు జీవీ ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని తన నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో ప్రజలిచ్చిన అధికారాన్ని అయిదేళ్లుగా పిచ్చోడి చేతిలో రాయిలా మార్చి అందరికీ దూరమైన దగాకోరు నాటకాల్ని ఇప్పుడెవరు నమ్మే పరిస్థితు ల్లో కూడా ఎవరూ లేరన్నారు జీవీ. జగన్ ఆస్కార్ స్థాయి నటనల్ని, గోబెల్స్‌ను మించిన వైకాపా, ఐప్యాక్ అబద్ధపు ప్రచారాల్ని చూసి నవ్వుకుంటున్నా వారికి సిగ్గురావడం లేదని ఎద్దేవా చేశారు. విజయవాడలో జగన్‌పై రాయి, అనంతర పరిణామాలపై ఘటన జరిగిన రెండు నిమిషాల వ్యవధిలోనే తెలుగుదేశం పార్టీ వారే దాడి చేశారని చిత్రీకరించడం దుర్మార్గం కాదా అని ప్రశ్నించారు. పైగా రాష్ట్రంలో 4 రోజుల్లో సంచలనం జరిగే అవకాశం ఉందని వైకాపా శ్రీధర్‌రెడ్డి చెప్పడం, అతడు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసినట్లే జరగడం వెనక ఆంతర్యమేంటని నిలదీశారు జీవీ. ఘటన జరిగిన వెంటనే వైకాపా వాళ్లు చేతుల్లో పట్టుకున్న ప్లకార్డులు కూడా ముందే సిద్ధం చేసుకున్నారంటేనే మరింత ఆశ్చర్యంగా ఉందన్నారు. ఈ నాటకం కోసమే కరెంట్ కూడా తీసేశారన్నారు. చూస్తుంటే ఇదంతా జగన్నాటకంలో భాగంగా కనిపిస్తోందన్న జీవీ దీనికి పెద్ద కుట్ర దాగి ఉందన్నారు. నాడు కోడికత్తి డ్రామా ఓట్లు కురిపించినట్లే ఈ నాటకంతో జనం మారిపోతారనే భ్రమలో జగన్, ఆ పార్టీ నాయకులు ఉన్నారని ఎద్దేవా చేశారు. కానీ ప్రతిసారి కట్టుకథలు నమ్మడానికి ప్రజలు అమాయకులు కాదన్నారు. సీఎంగా చెప్పుకోవడానికి ఒక్క మంచి పని కూడా చేయని జగన్ ఆ ప్రజావ్యతిరేకత నుంచి దృష్టి మరల్చడానికే ఈ నాటకాలకి తెరతీశారని చురకలు వేశారు. రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టేసిన జగన్ నిర్వాకాలకు నిదర్శనం గానే అతడి మేమంతా సిద్ధం బస్సుయాత్ర తుస్సు యాత్ర అయిందన్నారు జీవీ. వినుకొండలో సీఎం జగన్ రోడ్‌షోలో కనీసం 3వేలమంది లేక బస్సు దిగకుండా, నోరువిప్పకుండా వెళ్లిపోయి న విషయాన్నీ ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కొద్దిరోజులుగా తలపెట్టిన ప్రతి ప్రచార కార్యక్రమం, బహిరంగసభలు, రోడ్‌షోలు, బస్సు యాత్ర ఘోరంగా విఫలం కావడంతోనే సాను భూతి డ్రామాల స్టంట్ స్టార్ చేశారన్నారు జీవీ. ఇదేసమయంలో వినుకొండలో ఎమ్మెల్యే బొల్లా వారి అధినేతను మించిన ఆస్కార్ నటనతో చెరువులు తానే నింపినట్లు ప్రచారానికి ఫోజులిచ్చు కోవడానికి సిగ్గుండాలన్నార. నోరు తెరిస్తే గంటకో అబద్ధం. నిమిషానికో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అత్యవసర పరిస్థితుల్లో మంచినీటి అవసరాల కోసం కృష్ణాబోర్డునీటి ని విడుదల చేస్తే దానిని తమఘనతగా ఎలా చెప్పుకుంటారని దుయ్యబట్టారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వినుకొండ శాశ్వత తాగునీటి పథకం కోసం రూ.159 కోట్లు తీసుకొచ్చానన్న జీవీ.. ఆ పథకాన్ని మూలన పడేసి బొల్లా చెరువుల వద్ద ఫోజులిస్తూ ప్రజల్ని మభ్యపెట్టి ఓట్లు దండుకో వాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయిదేళ్లుగా అధికారంలో ఉండి సాగర్ నీటిని సరఫరా చేయకుండా పట్టణ ప్రజలతో దొండపాడు చేపల చెరువు కలుషిత నీటిని తాగించారన్నా రు. ఆ కలుషిత నీటిని తాగి ఎంతోమంది జ్వరాలు, జబ్బుల బారినపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. వినుకొండకు సరఫరా చేసిన దొండపాడు చెరువు కలుషితమైన నీటిని నింపిన బాటిల్‌ను మీడియా సమావేశంలో చూపించారు. ఇప్పుడు సాగర్ నీటిరాకను తమ గొప్పగా చెప్పుకుంటు న్న ఇదే ఎమ్మెల్యే బొల్లా ఐదు సంవత్సరాలుగా తాగునీటి చెరువులు ఎందుకు నింపలేదో ఎ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వినుకొండ అభివృద్ధి కార్యక్రమాలు మొత్తాన్ని బొల్లా ఇలా జగన్ కాళ్ల దగ్గర తాకట్టు పెట్టాడని నిప్పులు చెరిగారు జీవీ. అయిదేళ్లలో జగన్‌ను అడిగి రూపాయి కూడా తేలేక పోవడానికీ జీవీనే అడ్డుపడ్డాడా అని ప్రశ్నించారు. మైనార్టీ గురుకులం, బొల్లాపల్లి చెరువు అభివృద్ధి, వరికెపూడిశె ప్రాజెక్టు, తంగిరాల ఆనకట్ట, వంద పడకల ఆస్పత్రి, రోడ్లు, ఇళ్లు ఏమ య్యాయని ప్రశ్నలు సంధించారు. వాస్తవాలు అంగీకరించి బొల్లా ఇకనైనా పోజులు ఆపితే పద్ధతిగా ఉంటుందన్నారు. వినుకొండలో ముస్లింలు అధికంగా ఉండే ప్రాంతాలతో పాటు అన్నిచోట్ల తనకు మెజార్టీ వస్తుందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే బొల్లా 40 వేల ఓట్ల మెజార్టీతో ఓడిపోతున్నారని.. జూన్ 4న తాను చెప్పింది నిజం కాబోతుందని జోస్యం చెప్పారు. ఇప్పటికే బొల్లా శాశ్వత మాజీ అయ్యారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శమేమే ఖాన్ పళ్ళమేసాల దాసయ్య,దాసరి కోటేశ్వరరావు,పత్తి పూర్ణచంద్రరావు, బత్తుల గోవిందరాజులు పలువురు నాయకులు పాల్గొన్నారు

# శ్రీలంక అధ్యక్షుడికి పట్టిన గతే.. జగన్‌కూ: పడుతుంది





- **జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ ఘాటుగా విమర్శ**
- **జనసేనా ని సభకు. అపూర్వ స్పందన**
- **దుష్ట పాలనకు చరమగీతం పాడుదాం**

**తెనాలి, మేజర్ న్యూస్:** అధికార గర్వం ఉన్న వారిని ప్రజలు వెంటపడి తరుముతారని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గుంటూరు జిల్లా తెనాలిలో నిర్వహించిన వారాహి యాత్రలో పవన్ ప్రసంగించారు. రైతుల పాస్‌పుస్తకాలు, సరిహద్దు రాళ్లపై కూడా జగన్ బొమ్మలు వేస్తున్నారని మండిపడ్డారు. “ఒక ఆశయం కోసం వచ్చిన నాకు ఓటమి బాధ ఎలా ఉంటుందో మీకు తెలుసు. రెండు చోట్లా ఓడిపోయినా తట్టుకుని ముందుకెళ్తున్నా. ప్రజలు మోసం చేశారని నేనేమీ వెనక్కి తగ్గలేదు. రాష్ట్రం కోసం, ప్రజల కోసం మళ్లీ జనం మధ్యకు వచ్చా. వకీల్ సాబ్ చెప్పినట్టు నేను మీ కూలీని. అధికారం ఇస్తే సంతోషంగా పనిచేస్తా. ఒక కులాన్ని నమ్ముకుని రాజకీయాలు చేయట్లేదు. కూటమి ప్రభుత్వం రాగానే ఉద్యోగులకు 5వ తేదీలోపు జీతాలు ఇస్తాం. వ్యాపార వర్గాలకు అండగా ఉంటాం. ప్రతిభ ఉన్న వారిని ప్రోత్సహించే విధంగా పథకాలకు రూపకల్పన చేస్తాం. కేవలం కులగణనే కాదు.. ప్రతిభను గణించి మహిళలను ప్రోత్సహిస్తాం. ప్రతి మహిళ ఏదో ఒక నైపుణ్యం పెంచుకోవాలి.

**కౌలు రైతులకు చేస్తున్న సాయం చిరంజీవిని కదిలించింది..**

కౌలు రైతులకు జనసేన చేస్తున్న సాయం చూసి స్పందించిన అన్నయ్య చిరంజీవి రూ.5కోట్లు విరాళం ఇచ్చారు. సాయం చేయాలని రామ్‌చరణ్‌కు కూడా చెప్పారు. కౌలు రైతుల కోసం నేను చేసిన ప్రయత్నం ఆయన్ను కదిలించింది. ప్రజల కోసం బలంగా నిలబడ్డానని నన్ను ప్రశంసించారు. దోపిడీ దౌర్జన్యాలు ఇలాగే కొనసాగిస్తే శ్రీలంక అధ్యక్షుడికి పట్టే గతే జగన్‌కూ పడుతుంది. తాడేపల్లి ప్యాలెస్‌లోకి కూడా జనం చొచ్చుకెళ్లే రోజు దగ్గర్లోనే ఉంది. జగన్‌కు అధికార గర్వం తలకెక్కింది, అందరినీ తన బానిసలుగా భావిస్తున్నారు” అని పవన్ దుయ్యబట్టారు.

**ఐదేళ్ల దుష్టపాలనకు చమరగీతం పాడుదాం**

ఐదేళ్ల దుష్టపాలనకు చమరగీతం పాడుదామని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.ఆదివారం సాయంత్రం హెలికాప్టర్ లో చేరుకున్న ఆయనకు ఘనస్వాగతం పలికారు.అక్కడి నుంచి ర్యాలీగా బయలుదేరి సుల్తానాబాద్,చెంచుపేట,రైల్వే బ్రిడ్జి మీదగా మహాత్మా గాంధీ మున్సిపల్ మార్కెట్ చేరుకుని పురవేధిక వద్ద ప్రసంగించారు.రాష్ట్రంలో 40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులకు అన్యాయం చేసి రూ.450 కోట్లు దోచుకున్నారన్నారు.అక్క చెల్లిలు నా తోబుట్టువులని చెప్పే ఈ జగన్ రెడ్డి రాష్ట్రంలో 30 వేల మంది మహిళలు అదృశ్యమైతే ఎలాంటి దర్యాప్తు లేకుండా ఇక్క ప్రెస్ మీట్ కూడా నిర్వహించలేదన్నారు.మద్యం నిషేధం చేస్తానని హామీ ఇచ్చిన జగన్ సారాయి వ్యాపారిగా మారి కోట్లు సంపాదించే పనిలో ఉన్నాడన్నారు.ఇతనికి 16 కంపెనీలతో లాబీయింగ్ ఉందని వాటిలో మూడు కంపెనీలు ఇతని సొంత మనుషులవే అని దుయ్యబట్టారు. వైసీపీ పాలనలో ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ లేదని కూటమి ఏర్పడిన ఏడాదిలోపే ప్రభుత్వ ఉద్యోగులకు కంట్రీబ్యూటర్ స్కీం ను తీసుకువస్తామన్నారు.తెనాలి ఇసుక దోపిడి మామూలుగా లేదన్నారు.నాదెండ్ల మనోహర్ గెలిపిస్తే ఫోర్ వే లైను ఏర్పాటు చేస్తామని, వ్యవసాయ సాగు కొరకు నీళ్లు వచ్చేలా డ్యామ్ చేస్తామన్నారు.తెనాలిలో గంజాయి విపరీతంగా నడుస్తుందని యువకుల చేత స్థానిక నాయకులు వ్యాపారం చేయిస్తున్నారన్నారు.రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రిల్లో ఉద్యోగుల కొరత ఉందని కూటమి ఏర్పడిన వెంటనే ఫుల్ ఫిల్ చేస్తామన్నారు.రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో 100 పడగల ఆసుపత్రిలు ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడతామని జగన్ ప్రభుత్వంలో మద్యం సేవించి రోజుకు ఎంతోమంది చనిపోతూన్నారన్నారు.తెనాలిలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆర్యవైశ్యలపై దాడులు జరిగాయని కూటమి ప్రభుత్వం వచ్చాక ఆర్యవైశ్యలకు అండగా నిలబడతమన్నారు.తెనాలిలో బంగారానికి ఎక్కువ ప్రాధాన్యత ఉందని రాష్ట్రంలో ఎక్కువ ప్రాధాన్యత కలిగిన రెండో ప్రాంతం తెనాలి అని అన్నారు.నాదెండ్ల మనోహర్ పది ఏళ్ళు ఎమ్మెల్యే గెలిచిన అభివృద్ధి తప్పితే తెనాలిలో ఎలాంటి అభివృద్ధి లేదని మరలా నాదెండ్లను ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత అభివృద్ధిని తెనాలి ప్రాంత వాసులు చేస్తారన్నారు.రాష్ట్రానికి ఒక కూలిగా పని చేస్తానని మమ్మల్ని గెలిపిస్తే అభివృద్ధి కేరాఫ్ గా నిలబడతామని తెలిపారు.

# వినుకొండలో వర్తక, వ్యాపారులకు త్వరలో స్వేచ్ఛ: జీవీ ఆంజనేయులు

**వినుకొండ మేజర్ న్యూస్:** నియోజవర్గంలోని వర్తక, వ్యాపార వర్గాలంతా స్వేచ్ఛగా, స్నేహపూరి వాతావరణంలో పనిచేసుకునే రోజులు త్వరలోనే రాబోతున్నాయనీ తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్య క్షుడు జీవీ ఆంజేనేయులు అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న పదేళ్లలో స్థానిక వ్యాపారులకు ఒక్క చిన్న ఇబ్బంది కూడా రాకుండా చూసుకుంటే.. బొల్లా రాక నుంచి వ్యాపారులకు అన్ని కష్టాలే వచ్చాయన్నారు. వినుకొండ గంగినేని కల్యాణ మండపంలో ఆదివారం జరిగిన వర్తక, వ్యాపార వర్గాల ఆత్మీయ సమ్మేళనంలో కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బొల్లా బతుకే ఒక దొంగ బతుకు, నోరు తెరిస్తే అబద్ధాలు, అసత్య ప్రచారాలు తప్ప వేరే ఏం లేదన్నారు. దుకాణాలు సీజ్ చేయించడం, కేసులు పెట్టి పోలీస్‌స్టేషన్లు, జైలుకు పంపించడం లాంటి చిల్లర పనులు చేశాడని ఆయన ధ్వజమెత్తారు . చాలామంది అమాయకులపై కూడా తప్పుడు కేసులు పెట్టించారని మండిపడ్డారు. చివరకు వరికి గిట్టుబాటు ధరపై ప్రశ్నించిన సొంత పార్టీ కార్యకర్తను చెప్పుతో కొట్టడమే కాకుండా జైలుకు కూడా పంపించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే బొల్లా లాగా తాను డొల్ల మాటలు చెప్పనని.. మాటిస్తే నిలబెట్టుకునే వ్యక్తినే తప్ప మడమతిప్పే ప్రసక్తే లేదన్నారు జీవీ. బంగారు దుకాణాల వ్యాపారులను ఇబ్బంది పెట్టడం, సారాయి అమ్ముతున్న వైసీపీ కార్యకర్తలను వదిలేసి నల్లబెల్లం అమ్ముతున్నారంటూ ఆర్యవైశ్యులను ఇబ్బంది పెట్టడం ఏంటని ప్రశ్నించారు. నల్లబెల్లం అమ్మే ఆర్యవైశ్యులంతా దొంగలని మాట్లాడిన బొల్లా మాటలను ఎవరూ మరిచిపోలేరన్నారు. తెలుగుదేశం హయాంలో 21 ఎకరాల ఎన్‌ఎస్పీ స్థలానికి అనుమతులు తీసుకొచ్చానని.. దురదృష్టవశాత్తు ప్రభుత్వం మారిన తర్వాత ఎమ్మెల్యే బొల్లా షాపింగ్ కాంప్లెక్స్ కాదు కదా ఒక పార్కు కూడా ఏర్పాటు చేయలేకపోయారని ఎద్దేవా చేశారు. అధికారంలోకి రాగానే వినుకొండ లో అద్భుతమైన షాపింగ్ కాంప్లెక్స్‌ను కట్టించి మున్సిపల్ అధికారులతో చర్చించి రూ.3 లక్షల నుంచి రూ.4 లక్షలకే షాపును అప్పగించేందుకు బాధ్యత తీసుకుంటానని తెలిపారు. మాజీ సీఎం రోశయ్య మరణిస్తే జగన్‌రెడ్డి కనీసం కన్నెత్తి కూడా చూడలేదన్నారు. తెలుగుదేశం పార్టీ తరఫున రోశయ్య అంత్యక్రియల్లోనూ పాల్గొన్నానని సగర్వంగా




చెప్పుకుంటానన్నారు జీవీ. వినుకొండలో తాను రోశయ్య విగ్రహం పెడతామని చెప్పిన తర్వాతనే ఎమ్మెల్యే బొల్లా హడావిడిగా ఏర్పాటు చేశారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం రాగానే రోశయ్య కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా అందరికీ హామీ ఇచ్చారు జీవీ. రాష్ట్రంలో ఐదేళ్లుగా జగన్ ప్రభుత్వం అరాచకాలతో వర్తక, వ్యాపార వర్గాలు విసిగివేసారి పోయారని త్వరలోనే చిన్నా, పెద్ద అందరు వ్యాపారులకు వేధింపుల్లేని స్వేచ్ఛాయుత వాతావరణం కల్పిస్తామని భరోసానిచ్చారు. రకరకాలుగా వేధింపులకు గురి చేస్తున్న జగన్ సర్కారును గద్దె దింపి.. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఏర్పాటు దిశగా చిరువ్యాపారులు, వాణిజ్య వర్గాలన్నీ ఏకతాటిపైకి రావాలని ఆయన సూచించారు. కొత్త ప్రభుత్వంలో వారి ఆస్తులకు పూర్తి రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో క్లాత్ మర్చంట్, చింతపండు, బెల్లం, ఫ్యాన్సీ స్టోర్స్, మెడికల్ అసోసియేషన్, ఫర్నీచర్, బులియన్ మర్చంట్, పాన్ బ్రోకర్స్, ఆయిల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. టిడిపి నాయకులు మోటమర్రి నరసింహారావు, గట్టుపల్లి శ్రీనివాసరావు ,పెండ్యాల శ్రీనివాసరావు, పువ్వాడ కృష్ణ, పలువురు నాయకులు పాల్గొన్నారు